నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
9 మార్చి
2024
పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా

## హరహర..
# మహాదేవ

• సైవక్షేత్రాల్లో శివరాత్రి శోభ • భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు



**గుంటూరు, సాంస్కృతికం మేజర్ న్యూస్ :** హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులనామస్మరణ మధ్య శుక్రవారం నగరంలోని పలు శైవక్షేత్రాలతో మహాశివరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే స్వామి మూలవిరాట్‌కు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన అలంకరణ జరిగాయి. రాత్రి ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తికి అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవకాలంలో స్వామికి విశేష అభిషేకాలు అర్చనలు జరిగాయి. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే భక్తులు ఉపవాస దీక్షతో స్వామి దర్శనానికి బారులు తీరారు.

స్వామిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి నామస్మరణతో తెల్లవార్లు జాగారం చేశారు. నగరంలోని మారుతీనగర్ మారుతీదేవాలయంలోని శివాలయం, బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ధార్మిక ప్రాంగణంలో, సంపత్‌నగర్, ఆర్. అగ్రహారం, బ్రాడీపేట, అరండల్‌పేట, పాతగుంటూరు, మల్లికార్జునపేట తదితర ఏరియాలలోని శివాలయాల్లో మహాశివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

## పోటెత్తిన భక్తజనం



## శివాలయాలు
# భక్తులతో కిటకిట

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శివనామస్మరణతో నగరం పులకించిపోయింది. తెల్లవారు జాము నుండి భక్తులు వివిధ దేవాలయాలు సందర్శించి ఓం నమశ్శివాయ నామస్మరణతో పులకితులయ్యారు. నగరపాలక సంస్థ సిబ్బంది భక్తులకు కావలసిన ఏర్పాట్లు సమకూర్చింది. స్థానిక బందరు కోట వద్ద నాగులేరు వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. విశేష సంఖ్యలో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. మంగినపూడి సముద్ర తీరంలో భక్తులు మాఘ మాస పుణ్య స్నానాలు ఆచరించి, దత్త రామేశ్వరాన్ని సందర్శించారు. భక్తులు సముద్ర స్నానాలు భక్తి శ్రద్ధలతో ఆచరించారు. బీచ్ వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు, పోలీస్ బీట్ ఏర్పాటు చేశారు. దత్త రామేశ్వరం వద్ద బావుల్లో మిగతా 2లో



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామంలో వేంచ్చేసి ఉన్న బాలకోటేశ్వర స్వామి వారిని భక్తులు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల శివనామస్మరణలతో హోరెత్తింది. తెల్లవారుజాము నుండే శివరాత్రి జాతర మహోత్సవం లో భాగంగా మండల నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి, స్వామి వార్లను దర్శించుకున్నారు. పశుపతి దేవుడుగా పూజలు అందుకుంటున్న బాలకోటేశ్వర స్వామి వారిని పశు జాతిని సక్రమంగా 2

# హోరెత్తిన
## పెదకాకాని శివాలయం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్ధానము మహాశివరాత్రి పర్వదినమున భక్తులతో కిటకిటలాడినది. శ్రీ భ్రమరాంబ అమ్మవారు వనదుర్గాదేవిగా భక్తులను అనుగ్రహించినారు. తెల్లవారుజాము గం.3 నుండి భక్తులకు దర్శనమిచ్చారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11 లకు లింగోద్భవకాలమున స్వామ వారికి ఏకాథ మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



### శివాలయాలు భక్తులతో కిటకిట

స్నానమాచరించి శివయ్యను దర్శించుకున్నారు. స్థానిక రాబర్ట్ సన్ పేట రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారికి అభిషేకములు, అర్చనలు నిర్వహించారు. శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు, నిర్వహించారు. దేవాలయాన్ని స ర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవస్థానం ఈవో బి. సుబ్బారెడ్డి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. ఖోజ్జిల్లిపేట నాగేశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థాన ఈవో వై. శిరీష భక్తులకు కావలసిన ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు. మాజీమంత్రి బందరు శాసనసభ్యులు పేర్ని వెంకటరామయ్య (నాని) సతీమణి పేర్ని జయసుధ శివయ్య దర్శనం చేసుకొని, అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఆలయానికి విశేష సంఖ్యలో విచ్చేసి భక్తులు శివయ్యను దర్శించుకుని తరించారు. స్థానిక బచ్చు పేట శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో చక్రధరరావు సూచనల మేరకు దేవస్థాన సిబ్బంది భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షు లు ముత్తేవి రవికాంత్, ఆలయ సూపరింటెండెంట్ కొండవీటి మురళి, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వాలెంటీర్లకు వందనంలో సర్నాల తిరుపతిరావు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం మండలం చంద్రుగూడెం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్నాల తిరుపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్నాల తిరుపతిరావు మాట్లాడుతూ..వాలెంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని, ఎక్కడా కూడా అలసత్వం అనేది లేకుండా మీ పరిధిలో ఉన్నా వివిధ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని అలాగే వాలెంటీర్లు అందరూ పోటీతత్వంతో పని చేయాలని సూచించారు...అనంతరం ప్రతి 50 ఇళ్లకు ఒకరు చొప్పున పనిచేస్తున్న వాలంటీర్లకు వందనం పేరిట ప్రోత్సాహాలు అందజేశారుఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి పార్టీ పెద్దలు,ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.

### అత్యంత భక్తిశ్రద్ధలతో పశ్చాత్తాప పాదయాత్ర



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం సహాయం మాత దేవాలయ విచారణ గురువు ఫాదర్ అనిల్,, సహాయక గురువు ఫాదర్ జోసెఫ్ శుక్రవారం పశ్చాత్తాప పాదయాత్ర నిర్వహించారు. ఉదయం 6 గంటలకు సహాయమత దేవాలయం నుండి ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వెంబడి మూలపాడు దేవాలయం వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో సాగింది పశ్చాత్తాప పాదయాత్ర, ఈ పశ్చాత్తాప పాదయాత్రలో ప్రతి ఒక్కరు చేతిలో క్రీస్తు మరణించిన సిలువను మోస్తూ, క్రీస్తు అనుభవించిన శ్రమలను ధ్యానిస్తూ, మానవాళి కొరకు ఏసుప్రభు సిలువను మోస్తూ, మానవాళి పాప విమోచన కొరకు శిలువపై మరణించిన మరణ సంఘటనను గుర్తు చేసుకుంటూ కాలినడకన పశ్చాత్తాప పాదయాత్రగా ముందుకు సాగారు. మూలపాడు దేవాలయం చేరుకునే వరకు భక్తిశ్రద్ధలతో జపమాల జపిస్తూ, పరిశుద్ధ సిలువ మార్గాన్ని నిర్వహించారు. అత్యంత పవిత్రమైన శ్రమ దినాలను యావత్తు రాష్ట్ర దేశవ్యాప్తంగా ఈ 40 రోజుల క్రైస్తవులందరూ మరి ముఖ్యంగా రోమన్ క్యాథలిక్ కులు ఈ 40 రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ, ఏసుప్రభు పొందిన గాయముల చేత, మనలను రక్షించిన విధానాన్ని ధ్యానిస్తూ, ప్రతినిత్యము ప్రార్థనలు చేస్తూ, వారి భక్తి చాటుతున్నారు.మరి ముఖ్యంగా శుక్రవారం నిర్వహించిన పశ్చాత్తాప పాదయాత్ర ప్రతి ఒక్కరూ తమ శరీరమును, మనసును, ఆత్మను అదుపులో పెట్టుకుని, ఇలాంటి పుణ్యక్రియల ద్వారా దేవునికి ఇంకా దగ్గర కావడానికి ఈ పశ్చాత్తాప పాదయాత్ర ఎంతగానో ఉపయోగపడుతుందని, మనమే కాకుండా ఇతరులకు కూడా ఇలాంటి పవిత్ర క్రియల ద్వారా దేవునికి దగ్గర కావచ్చు అని సహాయక గురువు జోసఫ్ తెలిపారు. కాలినడకన నడుస్తూ మూలపాడు దేవాలయం చేరుకున్న అనంతరం కొండపై పరిశుద్ధ సిలువ మార్గము నిర్వహించారు.

# పోటెత్తిన భక్తజనం



(మొదటిపేజీ తరువాయి)

చూడాలని కోరుతూ మేకలు, గొర్రెల కాపరులు పశుజాతి పశుపోషకులు భారీగా తరలి వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయించారు. గ్రామంలోని భక్తులు ప్రభలు కట్టి మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. జనసేన నాయకులు మాదివాడ వెంకట కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు ల ఆధ్వర్యంలో 6 వేల మంది భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించి భక్తుల దాహార్తిని తీర్చారు. వేకనూరు పి.హెచ్.సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా అవసరం అయిన వారికి మందులు పంపిణీ చేశారు. దేవస్థాన అధికారులు భక్తులకు క్యూ లైన్లు, దైవదర్శనం ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ వంటి కార్యక్రమాలను పర్యవేక్షించగా మత్స్యశాఖ ఏడి సునీత ఆధ్వర్యంలో 20 పడవలు, 15 మంది గజ ఈతగాళ్ళను ఏ విధమైన ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన చిన్నారి గత 4 సంవత్సరాలుగా మహాశివరాత్రికి ప్రభను కట్టి మ్రొక్కులు తీర్చుకుంటున్నారు. శివరాత్రి మహోత్సవంలో భాగంగా కృష్ణానదిలో స్నానాలు ఆచరించి పిండ ప్రదానాలు సమర్పించడానికి పెద్ద ఎత్తున వంశోధారకులు తరలివచ్చారు. ఈ శివరాత్రిలో జంగం దేవర, గంగిరెద్దులు, విన్యాశాలు, మేళతాళాలతో నాట్యాలు చేయించారు. గంగిరెద్దుల వారితో పితృదేవతలను పొగిడించడం ఆనవాహితిగా వస్తున్న కార్యక్రమంలో భాగంగా అక్కడ బారులు తీరారు. మరుగు దొడ్డ నిర్మాణం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయగా డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఆలయ హుండీ ఆదాయం రూ. 73000**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం దేవాలయ అధికారులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీలను లెక్కించగా 73,272 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. గత సంవత్సరం 64,849 రూపాయలు రాగా, ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే 8,423 రూపాయల ఆదాయం పెరిగినట్లుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు.







# హోరెత్తిన పెదకాకాని శివాలయం





(మొదటిపేజీ తరువాయి)

ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగునని, 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము అత్యం వైభోపేతముగా జరుగునని ఆలయ పునః నిర్మాణ దాతలు కొల్లిపర వంశీకులు వారిచే అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత పుల్లాభట్ల వెంకటేశ్వర్లుచే కళ్యాణ వ్యాఖానము చేయబడునని ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసాదరావు, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. శివరాత్రి పర్వదినమున ఉదయం శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొన్న వారిలో స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య దంపతులు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శాసనసభ్యులకు ఆలయ అధికారులు, పాలకమండలి ఛైర్మన్, సభ్యులు సాదర స్వాగతము పలికినారు. శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకము, పూజలు అనంతరము ఆలయ వేదపండితులు శాసనసభ్యుల దంపతులకు వేదఆశీర్వచనము చేయగా ఆలయ అధికారులు, పాలకమండలి ఛైర్మన్, సభ్యులు స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి ప్రసాదము అందజేసినారు. ఇంకనూ మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మాజీ మేయర్ కన్నా నాగరాజు, పెమ్మసాని చంద్రశేఖర్,అంబటి మురళీకృష్ణ, దేవదాయశాఖ ట్రిబ్యునల్ ఛైర్మన్ కె.వి.ఎల్.హరినాథ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితర ప్రముఖులు ఉన్నారు. దేవాలయమునకు వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగు సూచనలు సిబ్బందికి సూచిస్తూ దేవాలయ ఉపకమీషనరు, పాలకమండలి ఛైర్మన్, సభ్యులు స్వయముగా పర్యవేక్షించినారు.శానిటేషన్ తదితర సౌకర్యాలపై ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించినారు. క్యూలైనులు త్వరితగతిన నడిపి భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము చేయించినారు. పెదకాకాని పోలీసు శాఖ వారు ఆలయ ప్రాంగణములో ప్రత్యేక విధులు నిర్వర్తించినారు. వైద్యశాఖ వారు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఆలయ ప్రాంగణములో ఏర్పాటు చేసినారు. ఇతర శాఖల అధికారులు శివరాత్రి పర్వదినము భక్తులకు ఏ విధమైన అసౌకర్యము కలుగకుండా వారి శాఖల నుండి సహాయ సహకారములు అందించినారు.ఆలయమునకు విచ్చేసిన భక్తులకు దాతలు ఉచిత ప్రసాదములు అందజేసినారు. దేవస్థానము, దాతల సహకారముతో అన్నప్రసాద వితరణ చేసినారు. మహాశివరాత్రి పర్వదినమున దేవస్థానమునకు రూ. 6 లక్షలు ఆదాయము వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమములో ఆలయ ఉపకమీషనరు కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసాదరావు, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు గజ్జల సుబ్బాయమ్మ, కొమ్మూరి శివరత్నాలు, తోట రవీంద్ర, కారంకి నాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమళ్ళ వెంకటరావు, చీడిపూడి అరుణ, పాలడుగు వేంకటేశ్వరరావు, మందాళ జ్యోతి, కాట్రోతు పార్వతి, వివిధశాఖల అధికారులు తదితరులు ఉన్నారు. ఆదివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారములో భక్తులను అనుగ్రహించెదరని తెలిపినారు. సాం.గం 4.00 లకు శ్రీ స్వామి వారి శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల దివ్య రథోత్సవము పంచ వాద్యములు, విశేష వేషధారణలతో విద్యుత్ దీపాలతో అత్యంత వైభవముగా జరుగునని తెలిపినారు అలాగే సోమవారము మధ్యాహ్నం గం.4.00 నుండి శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల తెప్పోత్సవము అత్యంత వైభవోపేతముగా వివిధ శాఖల సహకారముతో నిర్వహించబడునని అధిక సంఖ్యలో భక్తులు తెప్పోత్సవములో పాల్గొన్ని జయప్రదం చేయవలసినదిగా ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి దాసర శ్రీరామ వరప్రసాదరావు, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, పాలకమండలి సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రేమ ఎంత మధురం ఆర్య-అనుల నిండు నూరేళ్ల సావాసం

### ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో!

విజయవాడ, మేజర్ న్యూస్ : ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్‌తో తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం పంచుతున్న ఛానల్ జీ తెలుగు. ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు తాజాగా పిఠాపురం వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న జీ తెలుగు సీరియల్స్ ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య ఘనంగా జరిగిన కార్యక్రమం ఆర్య-అనుల నిండు నూరేళ్ల సావాసం, మార్చి 10 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మీ జీ తెలుగులో!




జీ తెలుగు ఇటీవల పిఠాపురంలో ప్రముఖ నటీనటులతో కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. ప్రముఖ యాంకర్ శ్యామల వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న 'నిండు నూరేళ్ల సావాసం', 'ప్రేమ ఎంత మధురం' నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించడమే కాకుండా పలు బహుమతులను కూడా పంచి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. ఈ రెండు సీరియల్స్ తమ నటనతో అలరిస్తున్న బాలనటుల ప్రదర్శనలు ప్రేక్షకులను మరింతగా ఆకట్టుకున్నాయి. అంతేకాదు, సరిగమప గాయనీగాయకుల ప్రత్యేక ప్రదర్శన వీక్షకుల హృదయాలను హత్తుకుంది. నాలుగేళ్లుగా తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఆదరిస్తున్న జీ తెలుగు సీరియల్ ప్రేమ ఎంత మధురం కథానాయకుడు శ్రీరామ్ వెంకట్ (ఆర్యవర్ధన్) ఈ కార్యక్రమం ద్వారా తన అభిమానులను పలకరించి మరింత ఉత్సాహాన్ని జోడించారు. అంతేకాదు ఈ సీరియల్ నుంచి వర్ష (అను), మహేశ్వరి (మాన్సీ), కరమ్ (నీరజ్) కూడా పాల్గొని అభిమానులను అలరించారు. ఇక, మొదటి ఎపిసోడ్ నుంచీ విశిష్ట ప్రేక్షకాదరణతో దూసుకుపోతున్న నిండు నూరేళ్ల సావాసం సీరియల్ నటీనటులైన రిచర్డ్ జోస్ (అమరేంద్ర), పల్లవి గౌడ (అరుంధతి), నిసర్గ గౌడ (భాగమతి), నవ్య రావు (మనోహరి)తోపాటు పిల్లలు కూడా పాల్గొని తమ అద్భుత ప్రదర్శనలతో మరచిపోలేని అనుభూతుల్ని పంచారు. జీ తెలుగు నటీనటులు తమ అభిమానులతో సెల్ఫీలు దిగడం, బహుమతులతో సర్ ప్రైజ్ చేయడంతోపాటు వారిని పలకరించి ముచ్చటించారు. దేవాలయాల సందర్శన నుంచి అభిమానుల ఇళ్లలో ఆనందాన్ని పంచడం వరకు ప్రేమ ఎంత మధురం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులు చెరగని అనుభూతులు పంచారు. ఘనంగా జరిగిన ఈ సరదా సంబరాన్ని జీ తెలుగు వేదికగా మీరూ మిస్ కాకుండా చూసేయండి!



## 'ఐసాకి బస్ నా చలేగా' ప్రచారాన్ని ప్రారంభించిన స్లైస్

విజయవాడ, మేజర్ న్యూస్ : సాటిలేని మామిడి అనుభవం అందించటంతో పాటుగా వినియోగదారులను ఆకర్షించే ప్రయత్నంలో స్లైస్ తమ నూతన బ్రాండ్ అంబాసిడర్ లేడీ సూపర్‌స్టార్, నయనతారతో తమ మొట్టమొదటి ప్రచారాన్ని ఈరోజు ప్రారంభించింది. ఈ సందర్భంగా పెప్సికో ఇండియా స్లైస్, ట్రోపికానా అసోసియేట్ డైరెక్టర్ అనూజ్ గోయల్ మాట్లాడుతూ ఈ వేసవి ప్రచారం, 'రస్ ఐసా కి బస్ నా చలేగా' స్లైస్ నూతన టీవీసీ రూపొందించిందన్నారు. ఆకట్టుకునే ఈ టివిసి ద్వారా, ఇది స్లైస్ యొక్క వదులుకోలేని ఆకర్షణను నొక్కి చెబుతుందన్నారు. ప్రామాణికమైన మామిడి రుచుల అనుభవంతో సమానమైన దాని సారూప్యతను వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారంతో, ఈ బ్రాండ్ మార్కెట్‌లలో నయనతార యొక్క విస్తృత ఆకర్షణను ఉపయోగించుకోవడం ద్వారా దక్షిణ భారతదేశంలోని వినియోగదారులతో దాని అనుబంధాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. దక్షిణాదిలో తమ మార్కెట్ కార్యకలాపాలను విస్తరించే లక్ష్యంతో ఈ టీవీసీ తీసుకువచ్చామని చెప్పారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



విజయవాడ, మేజర్ న్యూస్ : రాఘూర్ గ్రంథాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో పయనిస్తున్న తరుణంలో భాగంగా కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ జమలాపూర్ణమ్మ కృష్ణా జిల్లా గ్రంథాలయాలు అన్ని అభివృద్ధి బాటలో పనిచేస్తున్నందుకు కృషిచేసిన ఆమెను స్వర్గీయ పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య మనవడు సరస్వతీ సామ్రాజ్య అధ్యక్షులు అయ్యంకి మురళీకృష్ణ, వారి కుటుంబ సభ్యులు ఆమెను ఘనంగా సత్కరించెను. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.వి..డి. టి. నగేష్ రాఘూర్ గ్రంథాలయాధికారి కే రమాదేవి, జి ఉమారాణి, వై ధనలక్ష్మి, డి రమేష్, కే రాంబాబు, జె శంకర్,, వివిధ స్కూల్ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## మహిళా వ్యాపారవేత్తలకు సాధికారత కల్పించేందుకు బ్రిటానియా మేరీ గోల్డ్ హర్ స్టోర్

విజయవాడ, మేజర్ న్యూస్ : ప్రముఖ బిస్కెట్ బ్రాండ్‌లలో ఒకటైన బ్రిటానియా మేరీ గోల్డ్, మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేకమైన డిజిటల్ ఎకోసిస్టమ్ అయిన హర్ స్టోర్‌ను ప్రారంభించింది. ఈ హర్ స్టోర్‌ను భారతదేశంలోని మహిళా వ్యాపారవేత్తలందరికీ వారి ప్రయాణంలో నిరంతర మద్దతును అందించే ఒక వేదికగా రూపొందించారు. కలిసి వెళదాం, కలిసి ఎదుగుదాం (సాథ్ జుడో, సాథ్ ఉడో) అనే ట్యాగ్‌లైన్‌తో మహిళా పారిశ్రామికవేత్తలు ఐక్యంగా నిలబడి, ఒకరినొకరు సహకరించుకునేలా దీన్ని ఏర్పాటు చేశారు. మరింత ఎక్కువగా ఉండగలిగేలా సహాయక డిజిటల్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి బ్రాండ్ తన నిబద్ధత సారాంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష

రెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ : మండలంలోని రంగాపురం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల 10వ తేదీన 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తబిత శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు మొదటి ఇంటర్ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటలకు 4.30 గంటలకు 5వ తరగతి ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు దరూ తప్పని సరిగా హాల్ టికెట్‌తో పాటు ఆధార్‌కార్డు తీసుకురావాలన్నారు.

## మాల్ ఆఫ్ ఆసియాలో సామ్‌సంగ్ రెండో ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ స్టోర్ ప్రారంభం



విజయవాడ, మేజర్ న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ కంపెనీ సామ్‌సంగ్, బెంగళూరులోని మాల్ ఆఫ్ ఆసియాలో మరో కొత్త ప్రీమియం ఎక్స్‌పీరియన్స్ స్టోర్‌ను ప్రారంభించింది. విక్రయాలు, సేవల కోసం వన్-స్టాప్ షాప్‌గా రూపొందించబడిన ఈ స్టోర్ వినియోగదారులకు ఆకర్షణీయమైన అనుభవాలను అందిస్తుంది. దీనితో అనుసంధానించబడిన కనెక్టెడ్ డివైజ్ ఎకోసిస్టమ్ – సామ్‌సంగ్ స్మార్ట్ థింగ్స్ – ఆయా ఉత్పాదనల ప్రదర్శనతో పాటు వివిధ రకాల ఆకర్షణీయమైన కార్యకలాపాలను కూడా అందిస్తుంది. కొత్త ప్రీమియం ఎక్స్ పీరియన్స్ స్టోర్, మాల్ ఆఫ్ ఆసియా 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో బెంగళూరు ఉత్తర ప్రాంతాలలోని కస్టమర్‌ల అవసరాలకు అనుగుణంగా సామ్‌సంగ్ ఉత్పత్తులు, సేవల సమగ్ర శ్రేణిని అందిస్తోంది.

## కూడలి తిరుణాలలో భారీ అన్న ప్రసాద వితరణ



నందిగామ, మార్చి 8, మేజర్ న్యూస్: మండలంలో కూడలిలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న మహాశివరాత్రి తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమాలు సందర్భంగా విచ్చేయుచున్న భక్తులకు దేవస్థానం వారు, దాతల సమష్టి సహకారాలతో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంను కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, నందిగామ సిఐ హనీష్,దేవస్థానం ఛైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెరుకూరి రమేష్,కొలకలూరి వెంకటేశ్వరరావు,దేవినేని రామారావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హారతులు పట్టి ఆశీర్వదించిన తెలుగు మహిళలు



జి.కొండూరు మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నంకు చెందిన బీసీ నాయకులు గద్దం శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు గురువారం మైలవరం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు అండదండగా ఉన్నారని పేర్కొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ గురించి వారితో ప్రస్తావించారు.

## శివరాత్రి పర్వదినాన అన్నదాన ప్యాకెట్లు పంపిణీ



అవనిగడ్డ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేదలు ఆకలితో ఉండకూడదని ఒక భక్తుడు ఆధ్వర్యంలో 150 మందికి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పాత ఎడ్లంక బాలకోటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద భక్తులకు 120 భోజనం ప్యాకెట్లను పంపిణీ చేయగా దివిసీమకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామదేవత లంకమ్మ అమ్మవారి ఆలయం వద్ద 30 మంది వృద్ధులు, వికలాంగులకు అవనిగడ్డ సివారు బందలాయి చెరువుకు చెందిన పర్చూరి మురళి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. గత 6 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం రోజున అన్నదాన ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## మహిళల్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

### మహిళా దినోత్సవం సందర్భంగా కానూరు ఏవోఐలో రూ.999 ప్యాకేజీ ప్రారంభం

విజయవాడ, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్‌లో మహిళల్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు రూ.999 ప్యాకేజీని ప్రారంభించినట్లు డాక్టర్ అనీల పాటిబండ్ల శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. క్యాన్సర్ హెచ్.పి.వి వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభించామని, మహిళా దినోత్సవం థీమ్ బ్రేకింగ్ ది బైయప్.. అనే నినాదంతో స్థానికత కోసం సమానత అంటూ ఏవోఐలో శుక్రవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అమెరికన్ ఆంకాలజీ వైద్య బృందం హాజరై హెచ్.పి.వి వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కోట మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధిపై విజయం సాధించిన మహిళల ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఏఓఐ రీజనల్ సీవోవో మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఏవోఐ ప్రారంభించిన రూ.4వేలు కలిగిన క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ మహిళా దినోత్సవం సందర్భంగా కేవలం రూ.999కే అందుబాటులోకి తెచ్చామని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ సాయికృష్ణ కొల్లూరు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఏవోఐ జోనల్ డైరెక్టర్ పి.వి.ఆర్. కిరణ్ మాట్లాడుతూ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య పరిజ్ఞానం సహాయంతో క్యాన్సర్ వ్యాధిపై విజయం సాధించవచ్చన్నారు. వ్యాధి పట్ల అవగాహన పెంపొందించుకుని, లక్షణాలను గుర్తించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధిపై విజయం సాధించవచ్చని డాక్టర్ శ్రీకాంత్ కోటగిరి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవోఐ వైద్య బృందం పాల్గొన్నారు.



## మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

### ఎఫ్ట్రానిక్స్ మహిళాభివృద్ధిపై సదస్సులో ఎస్పీ కె.జి.వి. సరిత




**విజయవాడ, మేజర్ న్యూస్ :** మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థానంలో ఉంటున్నారని, మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.జి.వి. సరిత అన్నారు. బృందావన్ కాలనీలోని ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సెమినార్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సరిత మాట్లాడుతూ, మహిళలు నేడు ఎంతోమంది వారు ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానంలో ఉన్నారని ఇది మహిళల విజయం అన్నారు. ఒకప్పుడు మహిళలు కేవలం ఇంటికి లేదా వారు తమ పరిధి వరకే ఉండేవారని కానీ.. నేడు వారి లక్ష్యం కోసం ఎంతటి కృషి అయినా చేస్తున్నారని తెలిపారు. మహిళలు ప్రతి రోజూ వారి పనుల్లో పడి వారి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని అలా కాకుండా కుటుంబాన్ని చక్కగా చూడటంతో పాటు వారి ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎఫ్ట్రానిక్స్ సంస్థలో ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే మహిళలకు ఉపాధి అవకాశాలివ్వడంతో పాటు ఉన్నత సంస్థల్లో అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొంటూ ఈ సందర్భంగా ఎఫ్ట్రానిక్స్ సంస్థను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. సభకు అధ్యక్షత వహించిన ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ, మహిళలు తలచుకుంటే ఏదైనా చేయగలరని అందుకు ఉదాహరణే తమ సంస్థలో ఎక్కువ మంది మహిళలకు స్థానం కల్పించామన్నారు. వారంతా సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ డి.ప్రశాంతి, ఉద్యోగులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అరుణ్



**నందిగామ, మార్చి 8, మేజర్ న్యూస్:** మండలంలోని దాములూరు గ్రామ శివారు కూడలిలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా త్రివేణి సంగమం దక్షిణ కాశీగా పిలవపడే శ్రీ సంగమేశ్వర స్వామి వారిని ఉమ్మడి కృష్ణ జిల్లా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ పశ్చిమ కృష్ణా లో అత్యంత వైభవంగా జరిగే సంగమేశ్వర స్వామి కళ్యాణమహోత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది అని తెలిపారు.రైతన్నలకు, ప్రజలకి, విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలకి.. ఆ శివయ్య దీవెనలతో మంచి జరగాలని ఆకాంక్షించారు.

## నేడు కొండపల్లికి రానున్న రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం కొండపల్లి మున్సిపాలిటీ లో నేడు రాష్ట్రానికి రానున్న వైయస్ షర్మిల ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్మిక సంఘాలు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరిన బొర్రా కిరణ్ శుక్రవారం కొండపల్లి లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ నేడు శనివారం సాయంత్రం 4 గం లకు కొండపల్లి పుట్లమ్మ గట్టు క్యాంపులో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి ఇందిరమ్మ అభయం పథకం ద్వారా ప్రతినెల ప్రతి పేద కుటుంబానికి 5000 రూపాయలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ యిచ్చింది అని,ఈ కార్యక్రమాన్ని రేపు సాయంత్రం కొండపల్లి లో అధ్యక్షుల వారు, సీనేయెర్ నాయకుల సమక్షంలో అట్టడుగునున్న, పేదరికంతో భాదలు అనుభవిస్తున్న పేదల ఇంటికి వెళ్లి ప్రజలు మధ్యన మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేయటాన్ని లాంఛనంగా ప్రారంభించటానికి కొండపల్లి వస్తున్న సందర్భంగా పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయవలిసిందిగా కోరుచున్నాము.

# సహచర ధర్మణిలతో నియోజకవర్గంలో హోరాహోరీ ప్రచారాలు



**పెడన, మేజర్ న్యూస్ :** ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో ఇటు అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల సహచర ధర్మణిలు హోరాహోరీ ప్రచారంలో పాల్గొంటున్నారు. ఒకపక్క ఉప్పల హారిక అధికార పార్టీకి చెందిన జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్న తన భర్త పెడన నియోజవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉండటంతో గెలుపే లక్ష్యంగా అటు పార్టీ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ రాత్రి,పగలు ఎన్నికల ప్రచారంలో నిమగ్నం అవుతున్నారు. అంతేగాక ప్రజా దీవెన కార్యక్రమాల్లో వారిరువురికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. ఇది ఇలా ఉండగా ప్రతిపక్ష పార్టీకి, ఉమ్మడి జనసేన,టిడిపి పార్టీల అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష కూడా తనదైన శైలిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటుంది. ఇంటింటికి వెళ్లి అమ్మ బాగున్నారా ఆరోగ్యం ఎలా ఉంది మీ సమస్యలు ఏంటి అని అడిగి తెలుసుకుంటున్నారు. అంతేగాక కలంకారి కార్మికులతో కలిసి క్లాత్ పై ప్రింటింగులు కూడా వేస్తూ వారి బాధలను అడిగి తెలుసుకుంటున్నారు. తమ ఉమ్మడి పార్టీల సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళుతున్నారు.ఈ రెండు పార్టీల ప్రచారాలు చాలా ప్రశాంతంగా నియోజకవర్గంలో జరుగుతున్నాయి. ఇటు అధికార పార్టీ వైసిపి అభ్యర్థి ఉప్పాల రమేష్, అతని సతీమణి కూడా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులపై ఎటువంటి దూషణలు చేయకుండా ప్రచారంలో నిమగ్నమవుతున్నారు. అంతేగాక ఇటు జనసేన టిడిపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్, అతని సతీమణి శిరీష కూడా అధికార పార్టీ అభ్యర్థి పై దోషణలు చేయకుండా ప్రసారంలో కొనసాగటం ఇరువురు కూడా ఓటర్లను ఆకర్షిస్తున్నారు. ఇలాంటి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల హోరాహోరీ ప్రచారాలు జరగడంతో నియోజకవర్గ ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనాప్పటికీ రాబోయే ఎన్నికలలో పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటర్లు ఎవరికి కట్టబెడతారో వేచి చూడాల్సి ఉంది.



# యుగాంతం వరకు కరీమున్నీసా అమ్మ పేరు పదిలం

### ఏపీ డిప్యూటీ స్పీకర్ జాకియాఖానం



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** దివంగత ఎమ్మెల్సీ, హాజీయా ఎండీ కరిమున్నీసా అమ్మ పేరు యుగాంతం వరకు పదిలంగా ఉండేలా కుమారులు మహోన్నతమైన కార్యక్రమం గా, మస్జీద్ నిర్మాణం చేయడం అని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ స్పీకర్ జాకియాఖానం అన్నారు. విజయవాడ అజిత్ సింగ్‌నగర్ పైపులరోడ్డు సమీపం, రూరల్ మండలం అంబాపురం గ్రామ శివారు శుక్రవారం హాజి మొహమ్మద్ సలీమ్ సాహెబ్ కుమారులు ఎమ్మెల్సీ జనాబ్ ఎండీ రుహుల్లా, 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా, ఎండీ, అబ్దుల్లా, ఎండీ, రహమతుల్లా, ఎండీ,సమీ ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన,మస్జీద్ ఎ కరిమున్నీసా మదరసా ను పరమ పవిత్ర జాకియాఖానం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఫ్తీ హబీబ్ అహ్మద్ సాహెబ్ జుమ్మా కుధ్బా నమాజ్ చదివించారు. ఈ మహోన్నతమైన కార్యక్రమంలో ఉమ్మడి క్రిష్ణ జిల్లా జమాత్ అమీర్ సయ్యద్ అక్బర్ సాహెబ్ మిత్ర బృందం, అహెలె సున్నతుల్ జమాత్ అమీర్ నసీర్ అహ్మద్ మిత్ర బృందం, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే, సెంట్రల్ ఇన్ చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా, కో అప్షన్ మెంబర్ సయ్యద్ అలీమ్, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజ, ముస్లిం మైనారిటీ కార్పొరేటర్‌లు, మస్జీద్ కమిటీలు, ముస్లిం మతగురువులు, యావత్ ముస్లిం సముదాయం పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా 59వ డివిజన్ కార్పొరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా ధన్యవాదాలు తెలిపారు.

నేటి దినపత్రిక 'సూర్య'కు 17వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
17TH YEAR ANNIVERSARY
మంచి వార్తలను ఎప్పటికప్పుడు పాఠకులకు అందించడంలో అగ్రగామి
"నేటి దినపత్రిక సూర్య" భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను
అధిరోహించాలని కోరుకుంటూ
మీసం జయప్రద & డోకిపర్తి లక్ష్మీ భగవతి డిగ్రీ కళాశాల
(ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అనుబంధ సంస్థ)
ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద, గౌతమబుద్ధ రోడ్డు, మంగళగిరి. ఫోన్: 08645 231003, సెల్: 92474 71057
నిర్మల జూనియర్ కాలేజి
కొత్తపేట, మంగళగిరి. ఫోన్ - 08645 232290, సెల్: 8142469723
డైరెక్టర్స్ అండ్ ప్రిన్సిపాల్స్ : డోకిపర్తి శ్రీనివాసరావు, వి.వి. ప్రసాద్

# పసుపు రైతులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం - షేక్ జలీల్



దుగ్గిరాల, మేజర్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం రైతులను నయవంచనకు గురిచేస్తుందని పసుపు రైతు.లు అనేక కష్టాలు చవిచూస్తుంటే రాష్ట్రప్రభుత్వం శోద్యం చూస్తుందని నవరంగ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అన్నారు. దుగ్గిరాల రైలు పేట లోని టర్మరిక్ అసోసియేషన్ హాల్ నందు శుక్రవారం నవరం గ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ తమ పార్టీకి సంబంధించిన మేనిఫెస్టో విడుదల చేసి నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జలీల్ మాట్లాడుతూ పసుపు రైతులు అనేక కష్టాలు పడుతుంటే. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు అన్నారు. బకింగ్ హెూమ్ కాలువ గట్టు బాగు చేసిన దాఖలాలు ఇప్పటివరకు లేవన్నారు. మంగళగిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తకు రాజకీయ విజ్ఞాన 0 శూన్యమని ప్రజలు సాధక బాధలు ఆమెకు తెలియవన్నారు. నవరంగ్ కాంగ్రెస్ పార్టీని రాబో యే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని జలీల్ కోరారు .బీఫార్మ్ ఉచితంగా ఇచ్చే పార్టీ ఏదైనా ఉందంటే అది నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు .రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదని ,రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగంగా మారుస్తున్నారన్నారు. వైసిపి ఒక సామాజిక వర్గానికి నియోజకవర్గంలో టికెట్ కేటాయించి, మిగిలిన వర్గాలను విస్మరి స్తుందన్నారు. తాను నియోజకవర్గంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తానని తమ గుర్తుగా బకెట్ కేటాయించడం జరిగిందని ప్రజలు తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించాలని.జలీల్ కోరారు .ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ సైదా, ఎస్సీ అధ్యక్షులు గుర్రం రామా రావు, విమెన్ వింగ్ అధ్యక్షురాలు సయ్యద్ ఖమురున్నీసా, మైనార్టీ అధ్యక్షురాలు రిజ్వాన ,ఉపాధ్యక్షులు మస్తాన్ ,సభ్యులు రఫీ, భాష, జానీ బ్యాగం. తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో ప్రత్యేక పూజలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగరం శివారు ప్రాంతాల్లోని శివాలయాలు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పాత గుంటూరు, కొత్తపేట, నల్లపాడు, కైలాసగిరి, పొత్తూరు, లాలుపురం, తదితర ప్రాంతాల్లోని శివాలయాల్లో ఉదయం నుంచి శివునికి ప్రత్యేక అభిషేకాలు అలంకారాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్లపాడు, కైలాసగిరి శివాలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దుగ్గిరాల మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలంలోని హిందువులు శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దుగ్గిరాల రే వేంద్రపాడు ,గొడవర్రు, పెదపాలెం, ఈ మని ,పేద కొండూరు, చిలువూరు తుమ్మ. పూడి, మోరంపూడి, పేరు గల పూడి ,మంచికలపూడి, కంఠం రాజుకొండూరు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో శివనామ స్వరంతో మారుమోగాయి .ఈమని చింతలపూడి గ్రామాల మధ్య ఉన్న భానుమతి తోట వద్ద మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా. అంగరంగ వైభవంగా తోటను తీర్చిదిద్దారు. గత పది సంవత్సరాలుగా అక్కడ వెలిసిన శ్రీ మహా నాగలింగేశ్వర స్వామి ప్రాంగణంలో మహిళలు భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు . భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. స్వామివారికి తెల్లవారుజామున మేలుకొలుపు ,సుప్రభాత సేవ మంగళ తోరణం ,పాలాభిషేకం నైవేద్య వితరణ వంటి కార్యక్రమాలు చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీమతి. బురుగు రాజా కుమారి, ఐపిఎస్ (డిఐజి, ఏపిఎస్పి బెటాలియన్, మంగళగిరి) హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి శ్రీమతి. బురుగు రాజా కుమారి, మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడతారో అక్కడ దేవుళ్లు సంచరిస్తారనే సామెతను గుర్తుచేశారు. సామాజిక మరియు ఆర్థిక రంగాలలో మహిళా సాధికారికత గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థినిలు మరియు మహిళలు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని, అది ఎంతో ప్రమాదకరమని తెలియచేసారు. ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసిన దిశ యాప్ ని అందరూ తమ ఫోన్లలో ఇన్స్టాల్ చేసుకోవాలని అన్నారు. విఐటీ - ఏపి విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం ఉన్న 33 శాతం మహిళా విద్యార్థుల సంఖ్యను రాబోయే కాలంలో 50 శాతానికి పెంచేందుకు వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం తప్పనిసరిగా చొరవ తీసుకోవాలని ఆమె సూచించారుఈ సందర్భంగా ముఖ్య అతిధి చేతులమీదుగా స్టార్ స్కీమ్ (సపోర్ట్ ది అడ్వాన్స్మెంట్ ఆఫ్ రూరల్ స్టూడెంట్స్) లో విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో ఉచిత విద్యను అభ్యసిస్తున్న 2023 - 24 బ్యాచ్ కు చెందిన 48 మంది విద్యార్థులకు ఉచిత లాప్టాప్ లు పంపిణీ జరిగింది. విఐటీ - ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీశ్ చంద్ర ముదిగంటి మాట్లాడు తూ అంతర్జాతీయ మహిళా దినోత్స వం యొక్క చరిత్రను, ప్రాముఖ్యతను తెలియచేసారు. విఐటీ - ఏపి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ మహి ళలకు విఐటీ - ఏపి విశ్వవిద్యాలయ అడ్మిషన్లలో అత్యంత ప్రాధాన్యత ఇస్తు న్నామని చెప్పారు. 2017 సంవత్సరం లో విఐటీ - ఏపి విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో కేవలం 8 శాతం మహిళా విద్యార్థుల తో ప్రారంభమైందని , ఇది ఇప్పుడు 33శాతంకి పెరిగిందని, త్వరలోనే ఇది 50 శాతానికి చేరు తుందని మేమ ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖాదీర్ పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సమాజానికి జీవనాడి




గుంటూరు,మేజర్ న్యూస్: ఆకాశంలో సగభాగంగా, శక్తికి విద్యకు చదువుకు అధి నాయకులు అయిన వారు స్త్రీలే అని డాక్టర్. ఎం. సురలత దేవి మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సంతోష్ నగర్ కార్డ్స్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో క్రైస్తవ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజంలో విద్యాపరంగా ఆర్థిక పరంగా వెనుకబడి స్త్రీలే ఉన్నారన్నారు. స్త్రీలు తమ కాళ్లపై తాము నిలబడగలిగి సమాజంలో పురుషులు అనుభవి స్తున్న హక్కులు సమానంగా అనుభవించాలి అనే ఆలోచనతో ఉద్భవించినదే ఈ మహిళా దినోత్సవం అని అన్నారు. సమాజంలో మహిళలపై అత్యాచారాలు ఎక్కువైనాయి ఆడపిల్లలను పని పిల్లలుగా మారుస్తున్నారు . ఈ విధానం అంకరించి పోవాలంటే ప్రతి మహిళ చదువుకోవాలని ప్రార్థిస్తా బాలిక మహిళ విద్యను ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కళాశాల విద్యార్థులు మంచిగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆమె కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాలల కరస్పాండెంట్ యం. సత్య వాణి మాట్లాడుతూ మహిళలను ప్రతి రంగంలోనూ మినహాయింపు గా చూస్తున్నారు. ఆడపిల్ల పుడితే ఆరాధనకు వెళ్తున్నారు భారంగా భావిస్తున్నారు. కానీ మహిళ పోషించే గొప్ప పాత్రను విస్మరిస్తున్నారు. ఒక మహిళ తాను కరిగిపోతూ లోకానికి వెలుగును పంచే కొవ్వొత్తుల కుటుంబం కోసం తను కరిగిపోతూ సేవ చేస్తుందని ఆమె వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ దీనమ్మమాట్లాడుతూ మహిళా అభివృద్ధికి గతంలో మహిళలు చేసిన పోరాటమే ఈనాటి మహిళా దినోత్సవం జరుపుకోవడానికి. కార్డ్ సంస్థ కళాశాలలో మహిళా విద్య అందించబడుతుందని విద్యార్థులు చదువుకునే జీవితంలో గొప్ప స్థానంలో నిలబడాలని కోరారు. మహిళ అంటే వినయము విధేయతలో పాటు శక్తీ కలిగి ఉండాలని అన్ని రంగాలలో రాణించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి ప్రశాంతి అన్నారు. కార్యక్రమంలో జ్యోతి సరోజిని మేరీ ఝాన్సీ కవిత స్వాతి క విద్యార్థులు పాల్గొన్నారు.

# నీ స్వలాభం కోసం మళ్లీ మళ్లీ మోసం చేస్తూ జనంలోకి రావడానికి సిగ్గు అనిపించడం లేదా నరేంద్ర



పొన్నూరు మేజర్ న్యూస్ : కమర్షియల్ పొలిటిషియన్ ధూళిపాళ్ల నరేంద్ర ఖబర్దార్! స్వలాభం కోసం మళ్లీ మళ్లీ మోసం చేస్తూ జనంలోకి రావడానికి సిగ్గు అనిపించడం లేదా నరేంద్ర పొన్నూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ వ్యాఖ్యలతో పొన్నూరు నియోజకవర్గ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. వైకాపా సమన్వయకర్త, వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ తన సూటి ప్రశ్నలతో తెదేపా నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పై ధ్వజమెత్తారు. వైకాపా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో అంబటి మురళీ కృష్ణ మాట్లాడుతూనీ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకోవడానికి ఇన్నాళ్లూ పొన్నూరు జనాన్ని, రాజకీయాలని వాడుకున్నావు, ఇంకా చాల లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు. రెండు మూడు తరాలకు సరిపడా సంపాదించావు, ఇంకా నీ తపనకు అంతం లేదా? అని ఆయన నిలదీశారు. కార్పొరేట్ ఆస్పత్రిని నీ సొంతవ్యాపారంలానడుపుతున్నావు, పొన్నూరు ప్రజలకు, ఆడబిడ్డలకు ఏనాడైనా ఉచితంగా ఒక్క రక్త పరీక్ష అయినా చేయించావా? ఒక్కరికైనా కనీసం ఉచితంగా ఈసీజీ చేయించావా? అవసరమైన వారికి ఆపరేషన్ చేయించి ఒక్కరి ప్రాణాన్నయినా కాపాడావా? అని ప్రశ్నించారు. 2024లో మళ్లీ తెదేపా తరపున ప్రజల్లోకి ఏ ముఖం పెట్టుకొని వస్తున్నావు? అంటూ నిప్పులు చెరిగారు. 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచావు, కనీసం జనం బాధలు చెప్పుకునేందుకు ఒక కార్యాలయం అన్నా ఏర్పాటు చేశావా? వారి కష్టాలు వినే సమయం నీకు ఉందా? అని ఆయన నిలదీశారు. నేను సేవా కార్యక్రమాలతోనే జనంలోకి వచ్చా, ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అని మరోమారు స్పష్టం చేశారు. నా సొంత డబ్బుతో పొన్నూరు ప్రజానీకానికి కళ్ళజోళ్ళు ఇచ్చాను, దాని ఉద్దేశ్యం వారిని కళ్ళలో పెట్టుకొని చూసుకుంటానని వివరించారు. నా సొంత ఖర్చులతో గుండె పరీక్షలు చేయించి, జనం గుండెలను, ప్రాణాలను కాపాడ గలిగాను.. దీని అర్థం ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఒక్క అవకాశం ఇవ్వండి, ఈ పొన్నూరును ఎంత మేరకు అభివృద్ధి చేయగలనో చేతల్లో చేసి చూపిస్తానని ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగనన్నను ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా నన్ను పొన్నూరు ప్రజా ప్రతినిధిగా గెలిపిస్తే స్వర్ణపురిలో సువర్ణ కాంతులు విరజిమ్మేలా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# నాసిరకం రోడ్లు.. నాణ్యతకు తిలోదకాలు..?



మంగళగిరి రూరల్ మేజర్ న్యూస్ : సుమారు 13. కోట్ల రూపాయలతో నిర్మించిన మంగళగిరి పట్టణ గౌతమ బుద్ధ రోడ్డు నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ నాసిరకం రోడ్డును నిర్మించాలని టిడిపి జిల్లా కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. బినామీ కాంట్రాక్టర్లతో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారని, భారీ అవినీతి జరిగిందని పోతినేని ఆరోపించారు. మరో రెండు నెలలలో టిడిపి జనసేన ప్రభుత్వం వస్తుందని గౌతమ్ బుద్ధ రోడ్డు నిర్మాణంపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి దర్యాప్తు చేపిస్తామని, అవినీతిలో భాగస్వాములైన వారిని జైలుకు పంపిస్తామని పోతినేని శ్రీనివాసరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మయ్య అనుమానాస్పద మృతి పై కేసు



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఎన్. బ్రహ్మయ్య (59) అనుమానా స్పదం గా మృతి చెందినట్లు శుక్రవారం నల్లపాడు పోలీసు లు కేసు నమోదు చేశారు. మంగళగిరి మండలం ఎర్ర పాలెం గ్రామానికి చెందిన ఇతను గతంలో పార్టీ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. అనేక ప్రజా పోరాట కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉండేవారు. గుం టూరు శివారు లింగాయపాలెం సి ఆర్ కాలనీ బాధితులకు ఆయన అండగా నిలిచారు. ఇటీవల పార్టీ నుండి ఆయన బయటికి వచ్చినట్లు సమాచారం. గుంటూరు రూరల్ జొన్నలగడ్డ గ్రామ శివారులోని ఒక నీటి కుంటలో స్థానికులు బ్రహ్మయ్య మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మొదట గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసులు భావించారు. విషయం తెలుసుకున్న మృతుని భార్య సామ్రాజ్యం సంఘటన స్థలానికి వచ్చి మృతి చెందినది తన భర్త బ్రహ్మయ్యగా గుర్తించినది. గురువారం తన భర్తతో కలిసి గుంటూరులోని పార్టీ కార్యాలయం వెళ్లి నట్లు.... బ్రహ్మయ్య నాకు పని ఉంది నువ్వు వెళ్ళు అంటే తాను తిరిగి ఇంటికి వచ్చానని... తరువాత ఏమి జరిగిందో తనకు తెలియదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన భర్త మృతి పై అనుమానాలు ఉన్నాయని పోలీసులు విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయాలని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు బ్రహ్మయ్యది హత్య...? ఆత్మహత్య....? అనే కోణంలో విచారిస్తున్నట్లు నల్లపాడు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## మహిళ సమాజానికి జీవనాడి



గుంటూరు మేజర్ న్యూస్ : యశస్వీ హాస్పిటల్స్ , స్త్రీ ప్రసూతి వైద్యురాలు ప్రసన్న దేవి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నేడు ఆసుపత్రి లోని మహిళలకు ఉచితముగా కన్సల్టేషన్ సేవలు అందించడం జరిగిందని చెప్పారు. అంతే కాకుండా రోటరీ క్లబ్ నందు మహిళా విభాగము అధ్యక్షురాలిగా నా వంతు సేవలందిస్తున్నానని ఈ విభాగం లో అనేక మంది వైద్యులు కలిగి ఉన్నారు అని తెలియజేశారు. ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా, మహిళలు కూడా అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలను గుర్తించి ఆదుకున్నప్పుడే స్త్రీ స్వాలంబనను సాధించిన వారు అవుతావని, అందుకు ప్రభుత్వాలు కూడా అనేక పథకాలు ద్వారా కృషి చేస్తున్నాయని ఈ యొక్క సదుపాయాలను ప్రతి మహిళ కూడా అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని ఈ మహిళా దినోత్సవం నాడు పిలుపునిచ్చారు. మహిళల అభివృద్ధి లో కుటుంబం కూడా సహకరించాలని అప్పుడే స్త్రీ సాధికారత సాధించగలమని ప్రగతికి పునాదులు పడతాయని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో యశస్వీ హాస్పిటల్స్ అధినేత %ఇఇఇఇఇఇ% ఫల్గున్నాఋ.

## భక్తులకు మజ్జిగ, ఆహారాన్ని అందచేసిన వేద సీడ్స్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మహాశివరాత్రి సంద ర్భంగా గుంటూరు పల్నా డు జిల్లాలలోని ప్రముఖ శైవ క్షేత్రాలు అయిన అమరావతి కోటప్పకొండ, సత్రశాల దేవస్థానాల వద్ద వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.పి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ ల సూచనల మేరకు మంచినీరు, మజ్జిగ ,పులిహోర , పెరుగన్నం లను భక్తులకు వేద సీడ్స్ మార్కెటింగ్ సిబ్బంది అందజేశారు. మండుటెండలో మజ్జిగను, ఆహారాన్ని అందజేయడం పట్ల భక్తులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది భక్తుల సౌకర్యార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఎక్కువ మంది భక్తులు ఈ శైవ క్షేత్రాలకు వస్తారు కాబట్టే ఆహారం, మజ్జిగను తప్పనిసరిగా అందచేస్తామని జీఎం దావులూరి నాగబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ జీఎం దావులూరు నాగబాబు, పిడిఓ హెడ్ చక్రపాణి, మేనేజర్స్ సుబ్రహ్మణ్యం, రమేష్, అజార్ నాయుడు, శ్రవణ్ కుమార్ , సిబ్బంది అనిల్ కుమార్ ,గోపి, వెంకటేష్, బ్రమ్మయ్య, ఇతరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



పెదనందిపాడు మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు పెదనందిపాడు లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం లో మహిళలు - సమస్యలు అనే అంశం మీద సదస్సు నిర్వహించడం జరిగింది. సదస్సు సిఐటియు మండల అధ్యక్షురాలు ఫణిదపు భువనేశ్వరి అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె పద్మ మాట్లాడుతూ మార్చి 8న న్యూయార్క్ లో జరిగిన కనీస పని గంటల, ఇతర హక్కుల కోసం జరిగిన కార్మిక పోరాట స్ఫూర్తిగా ఈరోజును అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు, ఆ పోరాట స్ఫూర్తితో మహిళల ందరూ సమానత్వం, హక్కుల సాధన కోసం అవసరమైన చట్టాలను రూపొందించుకోవడానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు, బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాన్ని మాటలలో కాకుండా చేతలలో తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని పార్లమెంటులో బిల్లు ఆమోదించిన ఇంకా అమలులోకి రాలేదు అన్నారు,వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరారు, అదేవిధంగా పురుషుల ఆలోచన విధానాలలో కూడా మార్పులు రావాలని లింగ సమానత్వం ఉండాలని, గృహహింస, లైంగిక వేధింపులు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు, తమ సమస్యలపై మహిళలు ముందుకొచ్చి పోరాడాల్సిన ఆవశ్యకతను, మహిళా దినోత్సవం సందర్భంగా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయురాలు గా పురస్కారం అందుకున్న ఉపాధ్యాయురాలు శ్రీమతి మక్కెన జవహర్ రాణి గారిని మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె పద్మ, సిఐటియు నాయకురాలు పి భువనేశ్వరి, కుట్టు శిక్షణ టీచర్ నల్లమోతు భారతి లు ఆమెకు పూలదండ, శాలువా, బొకేలు ఇచ్చి ఘనంగా సన్మానించారు, ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని మహిళలకు సూచించారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాపట్ల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు, ఎస్ టి యు నాయకులు గేరా మోహన్ రావు లు మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి తమ సందేశాన్ని అందించారు, కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటశివరావు, షేక్ షమీ, మర్రి లక్ష్మి, పటాన్ సలీం ,తేళ్ళ జీవన్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సహకారంతో 70 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ




మంగళగిరి టౌన్,మేజర్ న్యూస్ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 54వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందు కున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ నారా లోకేష్ కృషితో నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందు తున్నారని పేర్కొన్నారు. నారా లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే మహిళల కోసం మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తారని తెలిపారు. టీడీపీతోనే మహిళాభివృద్ధి సాధ్యమని, చంద్రబాబు పాలనలో మహిళలకు దక్కిన గౌరవం, పథకాలను గురించి మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, తాడేపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగుర మహాలక్ష్మి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కాటబత్తుని నిర్మల, నియోజకవర్గ అంగన్వాడీ సెల్ ప్రధాన కార్యదర్శి కామినేని మౌనిక, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, నియోజకవర్గ తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఎలమంచిలి పద్మజ, మంగళగిరి మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, కుంచనపల్లి తెలుగు మహిళ అధ్యక్షురాలు దాశెట్టి అరుణ, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక హక్కులు



తాడికొండ, మేజర్ న్యూస్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయని బందర్ పోర్టు ఎండి మేకతోటి దయాసాగర్ అన్నారు. తాడికొండ సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లా డారు భారత రాజ్యాంగంలో మహిళల కోసం విద్య ,వారసత్వ, సమాన, ఆస్తి హక్కులు కల్పించబడ్డాయన్నారు మహిళలు బాగుంటే సమాజం, రాష్ట్రం ,దేశం బాగుంటుందన్నారు .మహిళలకు అనేక రక్షణ చట్టాలు ఉన్నాయని అన్నారు .అమెరికాలో సైతం హక్కుల కోసం ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు .మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మంది మహిళల పేరు మీద ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు .ప్రభుత్వ పథకాల గురించి వివరించారు .మహిళలను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్ర మం బెజ్జం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, సర్పంచ్ తోకల సరోజినీ నరసిం హారావు, జొన్నలగడ్డ సర్పంచ్ మబ్బు శిరీష ,నిడుముక్కల సర్పంచ్ మాదాసు రత్నకుమారి, పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి వినూత్నంగా పొట్టేళ్ల ప్రభ



పొన్నూరు మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పురస్కరించుకొని పొన్నూరు పట్టణం నుండి కట్టెంపూడి గ్రామంలోని సంగమేశ్వర స్వామి దేవస్థానానికి పలు ప్రభలు పోటెత్తాయి .పొన్నూరు తెలగ పాలెం చెందిన బోడి రామారావు 11 సంవత్సరాల నుండి చిన్న వయసులో ఉన్న పొట్టేలును తీసుకొని వచ్చి ప్రతి సంవత్సరం శివరాత్రికి ప్రభ ను తయారుచేసి మేళ తాళాలు తప్పెట్లతో ప్రభను కట్టెంపూడి లో గల సంగమేశ్వర స్వామి గుడికి విద్యుత్ దీపాలతో అమర్చిన ప్రభను శుక్రవారం ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. ఈ విధంగా తమ మొక్కలను చెల్లించుకునేందుకు పొన్నూరు తెలగపాలెం చెందిన బోడి రామారావు గత 11 సంవత్సరాలుగా ఈ విధముగా గుడికి తీసుకువెళ్లడం ఆనవాయితీ గా వస్తున్నదని నిర్వాహకులు తెలిపారు. లైటింగ్ ప్రభ తో పాటు బోడి సుబ్బారావు, బోడి ఆదిలక్ష్మి , బోడి రామారావు , బోడి శ్రీదేవి ,బోడి ప్రియాంక , బోడి వెంకటేశ్వరరావు , బోడి లక్ష్మీప్రసన్న , మనోజ్ఞ , లక్ష్మీ మేఘన , రావూరి గోపి రావూరి లక్ష్మి ప్రసన్న ,బోడి మల్లికార్జునరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా తెదేపా - దాసరి జ్యోతి, నేపాకా పద్మావతి



గుంటూరు, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర కార్యాల యంలో తెలుగుమహిళల కేక్ కటింగ్, కలలకు రెక్కలు పథకం కరపత్రాలు విడుదల చేసారు. ఈ సందర్భముగా దాసరి జ్యోతి , నేపాకా పద్మావతి మాట్లా డుతూ.... మహిళా సాధికారత దిశగా తెలుగుదేశం పార్టీ అధి నేత నారా చంద్రబాబు నాయుడు గారు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారూ మరో కీలక ముందడుగు వేశారు. 'కలలకు రెక్కలు' అనే పేరుతో ఓ సరికొత్త పథకాన్ని మహిళల కోసం తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏ ఆడబిడ్డ కూడా చదువుకు సంబంధించి డబ్బుల కొరతతో ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో నూతన పథకాన్ని తీసుకుని వచ్చారు. ఏపీలో మహిళలకు వృత్తిపరమైన విద్యకు మార్గాలను అందించడంతో పాటు వారికి మరింత ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఇంటర్మీడియట్ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో సభాపతి విజయలక్ష్మి, వకుల దేవి, రమా దేవి,తదితరులు పాల్గొన్నారు.

# మజ్లిస్ ఉల్ ఉలమా కు చట్ట బద్ధం స్థలం కేటాయించాలి : మొహమ్మద్ నసీర్

గుంటూరు, మేజర్ న్యూస్ : ముస్లిం సమాజానికి దశా దిశా నిర్దేశించే మజ్లిస్ ఉల్ ఉలామా సభ్యులందరిని అకట్టుకోడానికి 10స నుండి వాళ్ళ మొర ని ఆలకించిని ముస్తఫా ఎన్నికలలో వారిని ప్రభావితం చేసే విధంగా నుండి ఒక్క అంగుళం కుడా ఇవ్వనటువంటి ముస్తఫా గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ముస్లిం సమాజానికి ఎటువంటి మేలు చేయకుండా కనీసం 10 గజాల స్థలం కూడా ఇవ్వకుండా ఇవాళ కమ్యూనిటీ ప్రజల్ని మభ్యపెట్టాలని ఎన్నికలు నోటిఫికేషన్ వారం ముందు తన మీద ఉన్న ప్రజా వ్యతిరేకన్ని కప్పిపుచ్చుకోవడానికి అనగా ప్రజలను మభ్యపెట్టే విధంగా ముస్తఫా నీచ రాజకీయాలు చేస్తూ కేవలం కంటి తుడువు కార్యక్రమంగా చెయ్యకూడదని నసీర్ తెలిపారు. ఉలమా కు అవసరమైన స్థలాన్ని న్యాయబద్ధంగా ఎటువంటి పేచీలు లేకుండా పూర్తిగా అప్పచెప్పాలని నసీర్ డిమాండ్ చేశారు.... శంకుస్థాపన చేసి చేతులు దులుపుకోకూడదని ప్రశ్నించినదుకు నసీర్ ను %ఎశ్రీఖ% అనుచరులు %ఎశ్రీఖ% అడ్డు కున్నారు.దీని మీద పూర్తిగా హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అడగడానికి ఇక్కడికి రావడం జరిగిందని రెండు సంవత్సరాలుగా అడుగుతున్న ఇవ్వకుండా పది రోజుల్లో ఏం పనులు జరుగుతుందని ఇలా నాటకాలు ఆడుతున్నారో చెప్పాల్సి ఉందని ఈ పది సంవత్సరాల్లో ముస్లిం సమాజం కోసం ఏ ఒక్క ఉపయోగపడే పని అయినా చేశాడా అని ఈరోజు మజిలీస్ ఉలమా పెద్దలు ఆకట్టుకోవడానికి ముస్తఫా ఇటువంటి నాటకాలు ఆడుతున్నాడని ముస్లిం ఉలమా పెద్దల మీద నాకు పూర్తిగా నమ్మకం ఉందని ముస్తఫా నీచ రాజకీయాలను గమనించాలని 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ఏం పీకాడో సమాధానం చెప్పాలని అంజుమన్ సంస్థను సొంత కుటుంబ సభ్యులకి అప్పజెప్పి ఈరోజు అంజుమన్ స్కూల్లో ఫీజులు అసలు దానికి పొల్చడుతున్నారని ఎటువంటి చర్చకైనా సిద్ధంగా ఉన్నానని ముస్లిం ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ఒక్క పనైనా ఈ పది సంవత్సరాలుగా ముస్లింసమాజం కోసం చేశాడని ఎక్కడైనా ఒక్క షాది ఖానా గాని, మైనారిటీలకు అవసరమైన ఒక లైబ్రరీ గాని, హాస్టల్స్ గాని, షాపింగ్ కాంప్లెక్స్ గాని కట్టాడేమో సమాధానం చెప్పాలని దమ్ముంటే చర్చకు సిద్ధం టైం ప్లేస్ డిసైడ్ చేసి ముస్లిం పెద్దలు, ప్రజల సమక్షంలో తేల్చుకుందామని సవాలు చేస్తున్నానని తెలిపారు కమిషనర్, మేయర్ కూడ పాల్గొనకుండా ఈ విధంగా శంకుస్థాపన చెయ్యడం వెనుక మర్మం ఏమిటో ఉలమాలకు నగర ముస్లిం సమాజానికి తెలియేచెయ్యాలని డిమాండ్ చేశారు. కమిషనర్, మేయర్ కూడ పాల్గొనకుండా ఈ విధంగా శంకుస్థాపన చెయ్యడం వెనుక మర్మం ఏమిటో ఉలమాలకు నగర ముస్లిం సమాజానికి తెలియేచెయ్యాలని డిమాండ్ చేశారు.

# ఈ స్థలం పవిత్రమైనది ....పెమ్మసాని




గుంటూరు, మేజర్ న్యూస్ : ఈ స్థలం పవిత్రమైనదని దీనిని బలపరిచిన హొసన్న మినిస్ట్రీస్ పాస్టర్లు ను అభినందిస్తున్నట్టు తెలిపారు. 1977లో 80 మందితో మొదలైన పండుగ నేడు నాలుగు లక్షల మందికి చేరుకున్నారంటే దాని వెనుక ఏసుక్రీస్తు ఆశీస్సులు ఉన్నాయని సందేశం ఇచ్చారు. శాంతి ప్రేమ పంచడానికి ఏసుక్రీస్తు జన్మించారని ఆయన మార్గంలో నడవాలని కోరారు. చిన్నప్పటి నుంచి పండుగ గురించి అనేకమార్లు విన్నాను... మొదటిసారిగా చూస్తున్నానని నా జీవితంలో నేను చూసిన పెద్ద పండుగ అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. దేవుని ఆశీర్వాదం పొంది ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు అనంతరం హొసన్నా మినిస్ట్రీస్ అధ్యక్షులు అబ్రహం.. చీఫ్ మినిస్టర్ జాన్ వెజ్లీ పాస్టర్లు రాజు... రమేష్.. పైడి పాలు.. చేసిన ప్రార్థన లో ఆయన పాల్గొని ఆశీస్సులు పొందారు.

# పొత్తులో ఎవరికి సీటు వచ్చినా గెలిపించాలి : చంద్రబాబు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపికకు సంబంధించి విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర్ణయాలను నాయకులు అర్థం చేసుకొని కలిసి పనిచేయాలని తెదేపా అధినేత చంద్రబాబు కోరారు. పార్టీ నేతలు, వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలతో అధినేత వరుసగా చర్చిస్తున్నారు. 12 నియోజకవర్గాల నేతలతో స్వయంగా మాట్లాడి ఎన్నికలకు సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. యర్రగొండపాలెంలో పార్టీ నేతలు మన్నె రవీంద్ర, ఎరిక్సన్ బాబు ఇద్దరూ కలిసి పనిచేయాలని సూచించారు. పార్వతీపురం నియోజకవర్గ నేతలు విజయ్, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్‌లతో చర్చించారు. విజయ్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. నంద్యాలలో ఫరూక్‌కు సహకరించాలని బ్రహ్మానందరెడ్డికి సూచించారు. కల్యాణదుర్గంలో సీటు దక్కించుకున్న సురేంద్రబాబుకు పూర్తి సహకారం అందించాలని ఉమామహేశ్వరనాయుడు, హనుమంతరాయ చౌదరిలను ఆదేశించారు. కురుపాం నేత దత్తి లక్ష్మణరావుతో ఫోన్‌లో మాట్లాడిన చంద్రబాబు.. పార్టీ అభ్యర్థి టీ జగదీశ్వరి గెలుపునకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా లక్ష్మణరావును నియమించారు. పార్టీ కోసం పనిచేయాలని చిత్తూరు జిల్లా నేత, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్‌కు సూచించారు. ఉంగుటూరు ఇన్‌ఛార్జి గన్ని వీరాంజనేయులు, పితాపురం వర్మ, పోలవరం బొరగం శ్రీనివాస్, నర్సాపురం పొత్తూరి రామరాజు, కాకినాడ రూరల్‌లో పిల్లి సత్యనారాయణమూర్తి, తాడేపల్లిగూడెం వలవల బాబ్జీలతో మాట్లాడారు. పొత్తులో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో ఎవరికి సీటు వచ్చినా గెలిపించేందుకు పనిచేయాలని నేతలకు వివరించారు. సీటు దక్కని ప్రతి ఒక్కరికీ పార్టీ న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు. స్వయంగా చంద్రబాబు మాట్లాడటంతో పార్టీ కోసం పనిచేస్తామని నేతలు స్పష్టం చేశారు.

# అలరించిన భక్తి గాన లహరి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక అరండల్‌పేట శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వరరాగ సుధ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన భక్తిగాన లహరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయకులు కె.వి. సాయిబాబా శర్మ, ఆర్.పి.యల్. నరసింహారావు తమ గాత్ర ధారణలో పలు భక్తిగీతాలను శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై శ్రీనివాస్, తబలాపై షణ్ముఖశర్మ వాయిద్య సహకారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

# కాంగ్రెస్‌లో చేరిన కూచిపూడి విజయ



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కూచిపూడి విజయ గురువారం తెలుగుదేశం పార్టీకి రాజీనామా. చేశారు . అనంతరం తనయుడు కృష్ణకాంత్ తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటివరకు తమ సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు... ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు మున్ముందు అదే విధంగా అందించాలని పేరు పేరున అందరికీ విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని మన్నవ. పూజలు



గుంటూరు, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు శివాలయాలలో జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ పరమేశ్వరుని ప్రార్థించారు..

## హరహర..... మహాదేవ



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులనామస్మరణ మధ్య శుక్రవారం నగరంలోని పలు శైవక్షేత్రాలతో మహాశివరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే స్వామి మూలవిరాట్‌కు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన అలంకరణ జరిగాయి. రాత్రి ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తికి అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవకాలంలో స్వామికి విశేష అభిషేకాలు అర్చనలు జరిగాయి. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే భక్తులు ఉపవాస దీక్షతో స్వామి దర్శనానికి బారులు తీరారు. స్వామిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి నామస్మరణతో తెల్లవార్లు జాగారం చేశారు. నగరంలోని మారుతీనగర్ మారుతీదేవాలయంలోని శివాలయం, బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ధార్మిక ప్రాంగణంలో, సంపత్‌నగర్, అగ్రహారం, బ్రాడీపేట, అరండల్‌పేట, పాతగుంటూరు, మల్లికార్జునపేట తదితర ఏరియాలలోని శివాలయాల్లో మహాశివరాత్రి మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

## శ్రీవారికి విశేష అభిషేకాలు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి జన్మనక్షత్రం సందర్భంగా విశేష అభిషేకాలు జరిగాయి. మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, అర్చనలు, అలంకరణ జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరస్వామి దర్శనంలో డా. పెమ్మసాని



గుంటూరు, మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెదకాకాని మల్లేశ్వర స్వామిని, క్వారీలో బాలకోటేశ్వర స్వామి దేవాలయాలను టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం దర్శించుకున్నారు. తొలుత పెదకాకాని దేవాలయంలోని మల్లికార్జున స్వామి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. పిదప స్వామి ప్రసాదాలను పెమ్మసాని స్వయంగా భక్తులకు అందజేశారు. అనంతరం క్వారీలో కొలువైయున్న బాలకోటేశ్వర స్వామి దేవాలయాన్ని కూడా దర్శించారు. అనంతరం నారాకోడూరు, సుద్దపల్లికి చెందిన పలు ప్రభలకు డా. పెమ్మసాని కొబ్బరికాయలు కొట్టారు. స్థానిక టీడీపీ – జనసేన నాయకులు పెమ్మసానిని కలిసి ప్రభల వివరాలను తెలియజేశారు.

# సమాజాభివృద్ధికి మహిళల్లో చైతన్యం రావాలి



పెదకాకాని మేజర్ న్యూస్ : సమాజం అభివృద్ధి చెందాలంటే మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్ని విషయాలలో చైతన్యవంతులై నిలవాలని భవాని మహిళా మండలి ట్రస్ట్ చైర్మన్ పాముల పాటి పద్మావతి పేర్కొన్నారు శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా భవాని మహిళా మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైర్మన్ పద్మావతి మాట్లాడుతూ ఎలాంటి స్వలాభం ఆశించకుండా సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో ఏర్పడినది భవాని మహిళా మండలి ట్రస్ట్ అని ఆమె పేర్కొన్నారు మహిళలను ఉన్నతవంతులుగా తీర్చిదిద్దడానికి తమ ట్రస్టు ఎప్పుడు ముందుంటుం దని అన్నారు పెదకాకాని మండలం లోని మండల కేంద్రమైన పెదకాకా నిలో మహిళా మండలి ట్రస్ట్ నిర్వహించటం గర్వంగా ఉందని అన్నారు మహిళలకు సంబంధించిన కంప్యూటర్ శిక్షణ కుట్టు అల్లికలు విద్యాబోధన వంటి రంగాలలో శిక్షణ ఇస్తూ మహిళలకు సంబంధించిన అన్ని సేవా కార్యక్ర మాలు నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు సేవ కార్యక్రమాలకు పార్టీలకు రాజకీయాలకు అతీతం గా ప్రతి ఒక్కరు సహకరించాలని భవాని మహిళా మండలి ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్ర మాలు నిర్వహించడానికి అందరి సహకారం అవసరమని ఆమె అన్నారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రోది ఫౌండేషన్ చైర్మన్ పి కృష్ణకుమారి మాట్లాడుతూ పెదకాకానిలో మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఆమె అన్నారు మహిళల పట్ల తనకున్న గౌరవంతో ఆనాడు నాగండ్ల సామ్రాజ్యం వేసిన పునాది నేడు భవాని మహిళా మండలి ట్రస్ట్ రూపంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుం దని ఆమె అన్నారు మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి కృష్ణకుమారి బహుమతులు అందజేశారు మహిళా మండలి ట్రస్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకొని అన్ని రంగాలలో రాణించాలని కోరారు కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పి సత్యనారాయణ జనసేన సమన్వయకర్త వడ్రాణం మాణిక్య బాబు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ ఉన్నత పాఠశాల నందు ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



పొన్నూరు మేజర్ న్యూస్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటికంపాడు రోడ్డులో శ్రీరామ పురపాలక ఉన్నత పాఠశాల (కాంతారావు స్కూలు) నందు మహిళలకు సన్మానము మరియు స్వీట్స్ పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. హై స్కూలు హెడ్మాస్టర్ లేజర్ బాబు ఆధ్వర్యంలో టీచర్స్ కి మరియు వాసవి వనిత క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ యు .జయశ్రీ లను ఘనంగా సన్మానం చేయుట జరిగినది . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లేజర్ బాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురోగతి సాధించాలంటే మొదట వారందరూ విద్యావంతులు కావాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మహిళా సాధికారిక కోసం ప్రభుత్వాలు కట్టుబడి పని చేయాలని ఆయన కోరారు వీరందరికీ బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ అభినందనలు తెలియపరిచినారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ వారు పాఠశాలకు సిమెంట్ బెంచిను అంద జేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ సభ్యులు బాపూజీ హిందీ విద్యాలయం ఉపాధ్యాయులు , పాఠశాల ఉపాధ్యాయినిలు ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు మతాలను మభ్యపెట్టే విధంగా ఎమ్మెల్యే ముస్తఫా స్టంట్స్



గుంటూరు, మేజర్ న్యూస్ : ముస్లిం సమాజానికి దశ దిశ నిర్దేశించే జమేత్ ఉలామా సభ్యులందరిని ఆకట్టుకోడానికి ఇన్ని సంవత్సరాలనుండి ఒక్క అంగుళం కుడా ఇవ్వనాటువంటి ముస్తఫా గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ముస్లిం సమాజానికి ఎటువంటి మేలు. చేయలేదనీ తెదేపా ఇంచార్జి నసీర్ శుక్రవారం విమర్శించారు. కనీసం 10 గజాల స్థలం కూడా ఇవ్వకుండా ఇవాళ కమ్యూనిటీ ప్రజల్ని మభ్యపెట్టాలని ఎన్నికలు పది రోజుల ముందు కోడ్ వస్తుం ది అనగా ప్రజలను మభ్యపెట్టే విధంగా ముస్తఫా నీచ రాజకీ యాలు చేస్తూ కార్పొరేషన్ కి సైట్ లో ఖాళీగా ఉన్నటువంటి ఒక ప్రదేశంలో కార్పొరేషన్ లో ఎటు వంటి అజెండా పెట్టకుండా ముస్లిం సమాజానికి తెలియజేయ కుండా సంబంధించినటువంటి శంకుస్థాపన చేస్తున్నాడని దీని మీద పూర్తిగా హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అడగడానికి ఇక్క డికి రావడం జరిగిందని రెండు సంవత్సరాలుగా అడుగుతున్న ఇవ్వకుండా పది రోజుల్లో ఏం పనులు జరుగుతుందని ఇలా నాటకాలు ఆడుతున్నారో చెప్పాల్సి ఉందని ఈ పది సంవత్సరాల్లో ముస్లిం సమాజం కోసం ఏ ఒక్క ఉపయోగపడే పని అయినా చేశాడా అని ఈరోజు మజిలీస్ ఉలమా పెద్దలు ఆకట్టుకోవ డానికి ముస్తఫా ఇటు వంటి నాటకాలు ఆడుతు న్నాడని ముస్లిం ఉలమా పెద్దల మీద నాకు పూర్తి గా నమ్మకం ఉందని ముస్తఫా నీచ రాజకీయాలను గమనించాలని 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ఏం పీకాడో సమాధానం చెప్పాలని అంజుమన్ సంస్థను సొంత కుటుంబ సభ్యులకి అప్పజెప్పి ఈరోజు అంజుమన్ స్కూల్లో ఫీజులు అసలు దానికి పొల్చడుతున్నారని ఎటువంటి చర్చకైనా సిద్ధంగా ఉన్నానని ముస్లిం ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా ఒక్క పనైనా ఈ పది సంవత్సరాలుగా ముస్లింసమాజం కోసం చేశాడని ఎక్కడైనా ఒక్క షాది ఖానా గాని, మైనారిటీలకు అవసరమైన ఒక లైబ్రరీ గాని, హాస్టల్స్ గాని, షాపింగ్ కాంప్లెక్స్ గాని కట్టాడేమో సమాధానం చెప్పాలని దమ్ముంటే చర్చకు సిద్ధం టైం ప్లేస్ డిసైడ్ చేసి ముస్లిం పెద్దలు, ప్రజల సమక్షంలో తేల్చుకుందామని సవాలు చేస్తున్నానని తెలిపారు

# ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలని దుగ్గిరాల ఎస్సై బి. మహేంద్ర అన్నారు. దుగ్గిరాల మండలంలోని చింతలపూడి ఈమని, పెరుగలపూడి గ్రామాలలో గురువారం పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూ డీ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు కవాతు. నిర్వహించడం జరుగుతుందని ,అందులో భాగంగానే ఈ గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు .సమస్యాత్మక ప్రాంతాలలో భద్రతా దళాలు పహరా ఉంటుందన్నారు .జరగబోయే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు రాజకీయ పార్టీలు సహకరించాలని ఎస్సై బి మహేంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ఐ సత్తార్ ,కృష్ణ ,గోపి , సిబ్బంది పాల్గొన్నారు. .

# భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

**నందిగామ, మార్చి 8, మేజర్ న్యూస్ :** మహాశివ రాత్రి పర్వదినం పురస్కరించుకొని నందిగామ మండలంలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిట కిటలాడాయి. దక్షిణ కాశీగా పేరుగాంచిన నంది గామ మండలం దామలూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి వారి మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుండి భక్తులు వాహనాలలో కూడలికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ఈవో వాసిరె





డ్డి భూపాల్ ఆలయ కమిటీ చైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు ల పర్యవేక్షణలో కూడలి సంగమం వద్ద తొట్టి జల్లు స్నానాలు తో పాటు సంగమ ప్రాంతంలో తెల్లవారుజాము నుండి భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి ఆలయం వద్ద క్యూలైన్లో బారులు తీరి శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు దాములూరు శ్రీనివాస్ శర్మ సంగమేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు బిల్వ పత్ర, పుష్ప అర్చనలు మూలమంత్ర హోమాధి క్రతులు నిర్వహించారు, కూడలి సంఘం వద్ద పితృదేవతలకు పెండ ప్రదానం దేవర్లకు ప్రత్యేక పూజ లు భక్తులు చేశారు. సంగమేశ్వర స్వామి వారిని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, జయ పేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు వాసవి క్లబ్ సభ్యులు, మంచినీరు మజ్జిగ పంపిణీ చేశారు. వీరులపాడు మండలం పల్లంపల్లి గ్రామానికి చెందిన కోయ రమేష్ ఆలయ పరిసరాల్లో మజ్జిగ మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు దాహార్తిని తీర్చారు. వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఆలయ కమిటీ సభ్యులు చేశారు. అంబారుపేట పల్లగిరి గట్టు నందిగామమునేటి తీరాన గల ఓంకారేశ్వర స్వామి, శ్రీ విజ్ఞాన నందీశ్వర స్వామి, రాఘవాపురం మునేటి తీరాన గల కోటరాయి గుట్టపై శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయాల్లో అర్చక స్వాములు యనమదల రాజేష్ శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకాలు పుష్పార్చన పూజలు వైదిక సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు.

## శివాలయానికి పోటెత్తిన భక్తులు



**కృత్తివెన్ను మార్చి 8 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిదిబ్బ గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణానికి ఆలయ చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు విజయలక్ష్మి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలతో ఆ ప్రదేశం అంతా శివన్నామస్మరణతో మారిమోగిపోయింది. మాజీ పార్లమెంటు సభ్యులు బాడిగ రామకృష్ణ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్న సమారాధన కమిటీ వారి ఆధ్వర్యంలో పసందైన వంటకాలతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది విధులు నిర్వహించారు. ఎప్పటికప్పుడు ఆలయ ఆవరణమంతా పరిశుభ్రంగా ఉంచేందుకు కృత్తివెన్ను పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ

**కృత్తివెన్ను మార్చి 8 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిదిబ్బ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానమందు మహాశివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ



ఉత్సవాలకు వచ్చే భక్తులకు బాడిగ శేషగిరిరావు రామాయమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని మాజీ పార్లమెంట్ సభ్యులు బాడిగ రామకృష్ణ ప్రారంభించారు. శుక్రు శని ఆది మూడు రోజులు జరిగే ఉత్సవాలలో ఈ మజ్జిగ పంపిణీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం బాడిగ ట్రస్ట్ ద్వారా ఈ మహోన్నత కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వారి తల్లిదండ్రుల పేరున ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎంతోమందికి సహాయం చేస్తూ ఉత్సవాలకు వస్తున్న భక్తులకు మజ్జిగ ప్యాకెట్స్ పంపిణీ చేయడం పట్ల ఆలయ చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు తో పాటు పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ ఎంపీపీ వలవల సత్యనారాయణ కుమారుడు గోపి స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ చేపట్టడం పట్ల ఆలయ చైర్మన్, అధికారులతో పాటు భక్తులు సంతోషం వ్యక్తం చేసారు. అలాగే ఆలయానికి వెళ్లే మార్గంలో అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్ద కూనసాని కృష్ణవేణి జ్ఞాపకార్థం వారి కుమారుడు కూనసాని నాగబాబు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీంతో పెద్ద ఎత్తున భక్తులు నాగబాబుని అభినందించారు.

## జనసేన ఆధ్వర్యంలో పిట్టలంకలో మజ్జిగ పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోడూరు మండల పరిధిలోని పలు గ్రామాల చెందిన భక్తులు మోపిదేవి మండలం పెద్ద కళ్ళేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి దేవస్థానానికి వెళుతున్న భక్తుల కొరకు కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు మజ్జిగ పంపిణీని నిర్వహించారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నాయకులు, అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకటకృష్ణ పాల్గొని మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి కూడా కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఇటువంటి చల్లటి మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయమని ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిర్వాహకులు 3500 మందికి మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ బావిశెట్టి ప్రభాకర్ రావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, తోట రాజేష్, కోట సురేంద్ర, కడవకొల్లు చిన్న రాజేష్, పేర్ని మణికంఠ, కంచర్లపల్లి వెంకటరమణ, వికృతి ప్రసాద్ తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన నేతలు పాల్గొన్నారు.

## రాఘవాపురంలో శివరాత్రి ప్రత్యేక పూజలు



**నందిగామ మార్చి 8 మేజర్ న్యూస్:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాఘవాపురం మునేటి తీరమున కోటరాయి గుట్టపై పరుశురాముల వారి చేతులమీదుగా పశ్చిమ ముఖంగా ప్రతిష్టించబడిన శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో ఆలయ అర్చకులు రాజేష్ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం మహాశివరాత్రినీ పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక రుద్రాభిషేకం అనంతరం రుద్రహోమ నవగ్రహ హోమం పూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్చకులు యనమదల రాజేష్ శర్మ నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమము జరిగినది. రాఘవాపురం కమ్మవారిపాలెం చుట్టుపక్కల గ్రామాల భక్తులు వందలాదిగా దేవాలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో సంపసాల రాంబాబు, చలమాల కొండ,మంచాల చంద్రశేఖర్, సర్పంచ్ పేసరమెల్లి సురేష్, రామకోటి గోపు మురళి, గోపు లక్షలు, గోపు పూర్ణ, కూరపాటి పూర్ణ శ్రీనివాసరావు, రాఘవాపురం, కమ్మవారిపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వసంతపై అభిమానంతో

## విస్తృతంగా సేవా కార్యక్రమాలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం లోని ఫెర్రీలో వినాయకుని గుడి వద్ద మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అభిమానులు శుక్రవారం భక్తులకు వెయ్యి లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జమ్ముల శ్రావణ్, మడుపల్లి ఆనంద్, తంబి, యశ్వంత్ కుమార్, సంజయ్, సుధీర్, మహేష్, ప్రీతమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓం నమశ్శివాయ అనే నామస్మరణతో మారుమోగిన శివాలయాలు

**పెదన, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా ఓం నమః శివాయ అనే రామస్మరణతో శివాలయాలు మారుమోగినాయి. తెల్లవారుజాము నండి శివాలయాల్లో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. వేలాదిగా మహిళలు పిల్లలు వృద్ధులు స్వామి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేశారు. తెల్లవారు జామునండి మహిళలు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక 11వ వార్డు కాపుల వీధి భక్త బృందం వారిచే శ్రీ గంగాపార్వతి సమేత శ్రీ అగస్తీశ్వర స్వామి ఆలయం వద్దకు ప్రత్యేకమైన ప్రభలతో ఆకర్షణగా పట్టణ ప్రధాన మీదుగా ఊరేగింపుగా బయలుదేరి వెళ్లారు. పెదన పట్టణంలో మొట్టమొదటిసారిగా ప్రభల ఊరేగింపుతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వందలాది మంది భక్తులు ఈ ప్రభలను వీక్షించి దర్శించుకున్నారు. ఆలయాల్లో రాత్రి ప్రత్యేక జాగరణ, భజన కార్యక్రమాలు నిర్వహించారు.



## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి





**కంచికచర్ల మార్చి 8 మేజర్ న్యూస్ :** శివ నామస్మరణతో శివాలయాలు మారుమ్రోగాయి. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా స్థానిక శివాలయంలో, బైపాస్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ శివ సాయి క్షేత్రంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి భక్తులు దేవాలయాలను సందర్శించారు. ఏకాదశి మహా రుద్రాభిషేకములు, బిల్వార్చనలతో పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం జరిపారు. శివ సాయి క్షేత్రంలో అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ వారిచే భక్తులకు ప్రసాదములు మంచినీటి ఏర్పాట్లు చేశారు. రాత్రి శివ పార్వతుల కళ్యాణం రంగ రంగ వైభవంగా జరిగింది. కళ్యాణానికి హాజరైన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు అల్పాహారం క్షేత్ర వ్యవస్థాపకులు గద్దె ప్రసాద్ దంపతులు చేశారు.



## గుడివాడలో వైభవోపేతంగా మహాశివరాత్రి

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుండి స్వామివారికి వేద పండితులు విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు తెల్లవారుజామునుండే క్యూ లైన్లలో బారులు తీరారు. బంటుమిల్లి రోడ్డులోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, గౌరీ శంకరపురం లోని చిన్న శివాలయం, బేతవోలులోని శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం, బైపాస్ రోడ్డులోని శ్రీ ఉమా నాగలింగేశ్వర స్వామి వారి క్షేత్రం, తదితర శైవ క్షేత్రాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి వేడుకల నిర్వహణకు అన్ని వ్యఏర్పాట్లు చేసామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని దేవదాయ శాఖ అధికారులు మీడియాకు తెలియచేశారు.



## దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు ఇన్పుట్ సబ్సిడీ

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీలో ఉచిత అన్నదాన కార్యక్రమం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం దక్షిణ కాశీగా పేరొందిన పెదకళ్ళేపల్లి గ్రామంలో శుక్రువారం మచిలీపట్నం మిత్రమండలి ఆధ్వర్యంలో 6,000 మందికి ఉచితంగా అల్పాహారం, భోజనాలు వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మచిలీపట్నం మిత్ర మండలి ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి వచ్చే శివ భక్తులు కోసం పెద్దకళ్ళేపల్లి లోపెద్ద ఎత్తున ఆధార్ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని బాలాజీ అన్నారు. అన్నదాన కార్యక్రమం శివరాత్రి పర్వదినం రోజు చేయడం శివాభిషేకం తో సమానం అని గిరిజాల సుధీర్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజాల సుధీర్ కుమార్, 76 మంది మిత్రులు కలిసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చే శారు. పెదకళ్ళేపల్లి లో శివరాత్రి పురస్కరించుకుని రెవెన్యూ పోలీస్ పంచా యతీ శాఖ రవాణా శాఖ వారు భక్తులకు ఇబ్బంది కలగకుండా మంచి ఏర్పాట్లు చేశారు. అన్నదాన శిబిరంలో ఉదయం భక్తులకి అల్పాహారాన్ని 11 గంటల నుండి మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లను చేశారు. సంక సుబ్బారావు, శ్రీను బాలు,కూరాకుల మురళి కృష్ణ, మల్లంపల్లి వీర వెంకట రామాంజ నేయులు బాబు, తాడేపల్లి రమేష్, మచిలీపట్నం 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆహారాన్ని పంపిణీ చేశారు.

## కేకే వృద్ధాశ్రమంలో పోపూరి గంటయ్య వర్ధంతి



**నందిగామ, మార్చి 8, మేజర్ న్యూస్ :** మండలంలోని మాగల్లు కేకే వృద్ధాశ్రమంలో జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన పోపూరి గంటయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో సంస్కరణ, చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్న వితరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కీసర విజయలక్ష్మి, చింతపల్లి సరోజిని, వేమూరి రాజ్యలక్ష్మి, మర బత్తుల శిరీష, అనె మాధవి,ఆశ్రమ నిర్వాహకులు, మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల శ్రీనివాస చౌదరికి ఎమ్మెల్యే పరామర్శ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నంకు చెందిన సీనియర్ తెలుగు దేశం నాయకులు మల్లెల శ్రీనివాసరావు చౌదరి కి ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. మైలవరం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు శ్రీనివాస చౌదరి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

## కౌన్సిలర్ దయా ఆధ్వర్యంలో జగనన్న ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి ఇళ్ల పట్టాలను మంజూరు చేయడం జరిగింది. అంతేగాక ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్లు చేయించి మరి పక్కా గృహ నిర్మాణాలకు పట్టం కట్టిన జననేత జగన్ కు ప్రజలు కొండపల్లి జేజేలు పలికారు. మున్సిపాలిటీ క్రాంతి స్కూల్‌లో ఏర్పాటుచేసిన రిజిస్ట్రేషన్ అయిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ మొగిలి దయ పాల్గొన్నారు.

# అంతా శివమయం





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలో శైవక్షేత్రాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. వేకువ జాము నుండే భక్తులు కృష్ణానదితో పుణ్య స్నానాలు ఆచరించి అవనిగడ్డలోని రాజశేఖర స్వామి వారి దేవస్థానం మండల పరిధిలోని వేకనూరు ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయం, మండల పరిధిలోని దక్షిణ చిరువోల్లంక, మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణానదీపాయల నడుమ వెలసిన బాలశివశంకర భగవాన్ ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించి స్వామి వారి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వార్లను ఆ యా ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి విశేషంగా అలంకరిం చారు. బాలశివశంకర్ భగ వాన్ ఆలయ నిర్వాహకు రాలు గుడిసేవ విజయలక్ష్మి భక్తులకు కావలసిన ఏర్పాట్ల ను పర్యవేక్షించగా, రాజరాజే శ్వరి సహిత రాజశేఖర స్వా మి వారి దేవస్థాన ట్రస్ట్‌బోర్డు చైర్మన్ సింహాద్రి రామనాధన్‌బాబు, ఆలయ కార్యని ర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

### అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో 6000 మందికి అన్నదానం

రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానం అన్నదాన కమిటీ ఆద్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 6 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల మాస శివరాత్రిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా శివరాత్రి సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా భక్తులు సామూహికంగా లింగాష్ఠకం, లలిత సహస్రనామ పారాయణం గావించారు. ప్రతి నెల నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో 3 వేల మంది భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండగా, మహాశివరాత్రి సందర్భంగా 6 వేల మంది భక్తులు పైగా అన్నప్రసాదాలను స్వీకరించారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# 144 సం.లకు ఒక సారి శని త్రయోదశితో కూడిన మహాశివరాత్రి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 144 సంవత్సరాలకు ఒక సారి శని త్రయోదశితో కూడిన మహాశివరాత్రి ఈ సంవత్సరం రావడం ఒక అద్భుత యోగం. ప్రతి ఒక్కరి జీవిత కాలంలో ఒక్క సారి మాత్రమే సంభవించే అరుదైన విషయం అని ఇది అత్యంత పుణ్యకాలం అని శ్రీ వాసవీ అమ్మవారికి ఆరాధ్యులైన నగరేశ్వర స్వామి వారికి 102 మంది ఆర్యవైశ్యులు అవనిగడ్డ ఆర్యవైశ్య సోదరి సోదరిమణులు ఆర్యవైశ్య మహాసభ అవనిగడ్డ విభాగం ఆద్వర్యంలో ఆరాధ్య కులదేవత వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర పరిశీలించి చూడగా ఆమె జీవితం అంతా కూడా కులదైవం అయిన నగరేశ్వర స్వామి వారినే కొలిచినట్లుగా తెలుస్తుంది. ఆమె ఆత్మార్పణ సమయంలో ఆమెతో పాటు 102 మంది ఆర్యవైశ్యులు త్యాగనిరతిని ప్రశంసిస్తూ వారి ఐక్యతను, సంఘటిత శక్తిని స్ఫూర్తిగా తీసుకుంటూ 144 సంవత్సరాలకు ఒక సారి వచ్చే శని త్రయోదశి శివరాత్రి అత్యంత పుణ్యకాలం కావడంతో వాసవీ అమ్మవారికి నగరేశ్వర స్వామి వారికి అవనిగడ్డ శివాలయంలో అమ్మవారి పేరు మీదుగా పరమశివుని లింగోద్భవ సమయంలో గంధం, విభూది, ఆవుపాలు, ఆవు పెరుగు, ఆవునెయ్యి, పసుపు, కుంకుమ, డ్రైఫ్రూట్స్ తేనెతో కలిపి స్వామి వారికి అభిషేకాలు చేశారు. శుక్రవారం సాయంత్రం శివరాత్రి పర్వదినం సందర్భంగా అవనిగడ్డ శివారు కొత్తపేట కృష్ణానది ఒడ్డున గోపూజ చేసి అమ్మవారికి సంకల్పం తెలిపి మంగళ వాయిద్యాలతో అభిషేక ద్రవ్యాలను 102 కళస బిందెలతో కృష్ణానదీ జలాలను నింపుకుని అమ్మవారి నామ స్మరణతో ఊరేగింపుగా శివాలయానికి తరలివచ్చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యాలతో వృద్ధి చెందాలనే సంకల్పంతో ఈ కార్యక్రమంలో చేపట్టినట్లు ఆర్యవైశ్య నిర్వాహకులు తెలిపారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన దక్షిణ కాశీ





**చల్లపల్లి (మోపిదేవి), మేజర్ న్యూస్ :** మోపిదేవి మండల పరిధిలోని దక్షిణకాశీగా పేరుగాంచిన పెదకళ్ళేపల్లి గ్రామం శివనామ స్మరణతో మారుమ్రోగింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెదకళ్లేపల్లి భక్తులతో కిక్కిరిసింది. కృష్ణానది తీరంలో స్నానమాచరించి పితృదేవతలకు పిండ ప్రదానాలు సమర్పించడానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో పెదకళ్లేపల్లి గ్రామం ఇసుకవేస్తే రాలనంతగా కిటకిటలాడింది. పిండ ప్రదానాలు సమర్పించిన అనంతరం కాలినడకన గ్రామంలో స్వయంభుగా కొలువుతీరిన శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు దేవస్థానానికి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అవనిగడ్డ డిఎస్పి మురళీధర్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ, పులిహోర ప్రసాదం అన్న సమారాధనలను ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతిబసు, యువనేత సింహాద్రి వికాస్ బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్రామ్ శ్రీ దుర్గా నాగే శ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.



# ఎన్నికల కోడ్ సమీపిస్తున్న తరుణంలో వంద పడకల ఆసుపత్రి భవన శంకుస్థాపన



**నందిగామ, మార్చి 8, మేజర్ న్యూస్ :** పట్టణం లోని కాకాని నగర్‌లో బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ నేతలు వైఎస్సార్ ఎమ్మెల్సీ మీడియాతో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగుదేశం – జనసేన పార్టీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పై చేసిన అనుచిత, సంస్కార రహితమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. సౌమ్య కార్యాలయం నుండి ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఐదేళ్ల పరిపాలన ముగుస్తున్న తరుణంలో ఇంతకాలం పేపర్లలో, మిటింగ్ లలో వంద పడకల ఆసుపత్రి పూర్తయిపోయింది అన్న తీరుగా మాట్లాడుతూ ప్రజలను వంచన చేసిన నయా బ్రదర్స్ ఈరోజు ఆసుపత్రికి శంకుస్థాపన చేస్తున్నట్లుగా ప్రకటించడంతో గడిచిన రెండు సంవత్సరాలుగా ప్రజల ప్రజలను ఎలా మోసగించారో బట్టబయలైంది. అందుబాటులో ఉన్న ఆసుపత్రి అభివృద్ధిని నాలుగేళ్లలో ఇసుమంతైనా పట్టించుకోని మీరు 34 కోట్లతో సరికొత్త ఆసుపత్రిని నిర్మిస్తానంటే ప్రజలు నమ్మేది ఎట్ల అన్నది మీరే జవాబు చెప్పాల్సి ఉంది. ప్రారంభోత్సవాలు చేయడం, ప్రభుత్వ ఖర్చుతో భారీ ఎత్తున ప్రచారం చేసుకోవడంలో ఉన్న ఉత్సాహం ఆ పనులు పూర్తి చేయడంలో మీకు లేదన డానికి ఇలాంటి ఉదాహరణలు నియోజకవర్గంలో లెక్కలేనన్ని ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో సామాన్యుడు ప్రశ్నించినా జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులకు ఉంటుంది అలాంటిది ప్రతిపక్ష నాయకురాలు ప్రశ్నిస్తే అడిగిన ప్రశ్నకు సక్రమంగా జవాబు ఇవ్వాల్సిన బాధ్యత మరిచి. కనీసం ప్రశ్నించింది ఒక మహిళ ప్రతినిధి అన్న విచక్షణ కూడా లేకుండా సంస్కార రహితంగా, అనాగరికంగా ఎమ్మెల్సీ తీరు అత్యంత దురదృష్టకరం,ఆయన భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉంది.అంతులేని అవినీతి దాహంతో నందిగామలోని కొండలు గుట్టలు, చెట్లు చేమలు, ఉసిక నుండి అన్నిటిని అడ్డంగా దోచుకున్న డబ్బుతో అహంకారం తలకెక్కి కన్ను మిన్ను కానక ఇష్ట రాజ్యంగా మాట్లాడే దుస్థితికి చేరుకున్నారు.ప్రజలని మభ్యపెట్టడానికి ప్రజల చెవిలో మీరు పెట్టాలనుకున్న ఆ రెండు జీవో కాపీలవల్ల ఎలాంటి ఫలితము ఉండదని గ్రహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శాఖమూరు స్వర్ణలత, కొంగర శ్రీకాంత్, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, కొప్పాకుల శ్రీనివాసరావు, సజ్జ అజయ్, రాజు, అసిన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రసాదంపాడులో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు



**విజయవాడ రూరల్,మేజర్ న్యూస్ :** రూరల్ మండల పరిధి ప్రసాదంపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోశుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నియోజక వర్గ తెలుగుమహిళా కమిటీ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలను శాలువాలతో సత్కరించి, సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి, నియోజకవర్గ మహిళామణులకు, ఆడపడు చులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గ టిడిపి,జనసేన ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడు తూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా జిల్లా పరిషత్తుల్లో తొమ్మిది శాతం అధ్యక్ష పదవులను మహిళలకు రిజర్వు చేస్తూ, అన్న స్వర్గీయ ఎన్టీఆర్ ప్రభుత్వం చట్టం చేసిందని, దీనివల్ల స్థానిక సంస్థల్లో మహిళలు కీలక పదవీబాధ్య తలను చేపట్టగలిగారని, ఆస్తి హక్కు కల్పించడం నుంచి ఉన్నత విద్యావకాశాలు కల్పన వరకు, ఆడపడుచుల అభ్యుదయం కోసం అహర్నిశలు టి.డి.పి కృషి చేసిందని తెలిపారు.సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించిన అన్న ఎన్టీఆర్ సమాజంలోని అన్ని పేద కుటుంబాలకు కూడు,గుడ్డ,నీడ అందించి, ఆడపడుచులకు అండగా నిలిచారని అన్నారు. రూ. 2 కే కిలో బియ్యం, దేశంలోనే తొలిసారిగా పేదలకు పక్కా గృహాలు నిర్మాణం, సామాజిక పెన్షన్లు, కస్తూరిబా గురుకుల పాఠశాలలు, తొలి మహిళా యూనివర్సిటీ, ఉద్యోగ, ఉపాది, రాజకీయ రంగాల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర సంస్కరణలు, వినూత్న పథకాలు ఆనాడు అన్న ఎన్టీఆర్ పాలనలో తీసుకువ చ్చారని గుర్తు చేసారు. తదనంతరం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రన్న పాలనలో మహిళలు సాధికారత సాధించాలనే లక్ష్యంతో, గర్భిణులు,బాలింత స్త్రీలకు పౌష్టికాహారం అందించే అన్న అమృతహస్తం, తల్లి సురక్ష పథకం, అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు, నగర ప్రాంతాల్లోని గర్భిణులకు రూ.5500, గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 6000 అందించే తల్లీబిడ్డ చల్లగా అనే పథకం, 8,9,10వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ, శిక్షణలు – స్కిల్ డెవలప్మెంట్, పెళ్ళికానుక, దీపం పథకం, డ్వాక్రా సంఘాలు, పసుపు – కుంకుమ, స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు, మహిళల పేరు మీదనే ఇళ్ళ పట్టాలు, ఇళ్ళ నిర్మాణం, భూమి కొనుగోలు పథకం, చంద్రన్న భీమా తదితర పథకాలను చంద్రన్న విజన్ లో మహిళలకు సాధికారత అందించి ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో స్వావలంబనకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు.మహిళల సాధికారతకు నిలువెత్తు రూపంగా టీ.డి.పి నిలిస్తే, మోసకారి సంక్షేమంతో వైసీపీ తూట్లు పొడుస్తుందని విమర్శించారు. టి.డి.పి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను అమలుచేసి మహిళలను అన్ని విధాలా ఆదుకుంటామని, ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళామణులకు యార్లగడ్డ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూల్పూరి సాయి కళ్యాణి, మేడేపల్లి.రమ, పొదిలి లలిత, చిక్కవరపు నాగమణి, మండవ రమ్యకృష్ణ, బొమ్మసాని అరుణ, బుస్సే సరిత, దేవినేని సులోచన, గుడ్డేటి సుమతి, గుజ్జర్లపూడి అజిత, మల్లేశ్వరి, సుభాషిణి, శ్వేత, సాయి, గౌరి, సుకన్య తదితర మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు లేని సమాజం ప్రమాదకరం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మహిళలు లేని సమాజం ప్రమాధకరం అని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రచయత్రి సింహాద్రి పద్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ మహిళా సాధికారితే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పోషకాహారంతో శారీరక ఆరోగ్యంతో పాటు మనోబలాన్ని కూడా మహిళలు పెచుకోవలసిన అవసరం నేటి సమాజంలో ఉందన్నారు. మహిళలు ప్రతినిత్యం వృత్తి పరంగా తాను చూస్తున్న సమాజంలోని అనేక అంశాలపై మన ప్రవృత్తిలో రావలసిన మార్పులను సామాజిక మార్పు అవసరతను వివరించారు. దేశాభివృద్ధిలో మహిళలు కూడా భాగం కావాలని, మహిళపై పెట్టుబడి వేగవంతమైన పురోగతి సాధించాలని నేడు గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు అన్ని రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారన్నారు. అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు పురుషులతో సమానంగా ఏ రంగంలోనైనా తాను ప్రతిభ చూపగం అంటూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారన్నారు. గతం కన్నా నేడు మహిళలకు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించడం ద్వారా



మరింత మహిళా శక్తి సామర్థ్యాలను రుజువు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఎం.పి.పి తుంగల సుమతీదేవి, చల్లపల్లి వాసవీ క్లబ్ అధ్యక్షురాలు అమరవాణి, ఆర్ అండ్ బి డిఇ వరలక్ష్మీ, ప్రభుత్వ వైద్యశాల హెడ్ నర్స్ రాజ్ కుమారి పలు రంగాల్లో నిష్ణాతులైన మహిళలు, యువనాయకుడు సింహాద్రి తనయుడు వికాస్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీ నారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పోస్ట్‌మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొని పంచాయితీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు, పలు రంగాల్లో నిష్ణాతులైన మహిళలను దుసాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



## ఎమ్మెల్యే వసంత విస్తృత పర్యటన

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు గురువారం సాయంత్రం ఇబ్రహీంపట్నం మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి అత్మీయ సమావేశాలు నిర్వహించారు. ముందుగా చెన్నుబోయిన చిట్టిబాబు ఇంటికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక తెలుగుదేశం నాయకులు జంపాల సీతారామయ్య, రామినేని రాజా,గద్దం శ్రీనివాసరావు తదితర నాయకులతో కలసి మాట్లాడారు. తదనంతరం జూపూడి మూలపాడు గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిసి మాట్లాడారు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయిడు అదేశాల మేరకు యువనేత లోకేష్ బాబు సారధ్యంలో మైలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం అందరితో కలసి పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు వసంత కృష్ణని మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతు తెలిపారు.

## వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



**కృత్తివెన్ను మార్చి 8 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎండపల్లి పంచాయతీ గాంధీ నగరం గ్రామంలో ప్రధాన పంట కాలవపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం స్థానిక సర్పంచ్ పిన్నెంటి ప్రభూప్రసాద్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. సుమారు రూ. 65 లక్షల నిధులతో ఈ వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ వంతెన నిర్మాణంతో మూడు పంచాయతీల లో ఉన్న రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు వంతెన లేక పండించిన పంటను అమ్ముకోవడం కోసం ఎంతో ప్రయాస పడాల్సిన పరిస్థితిలు ఉన్నాయని ఇప్పటికైనా వంతెన నిర్మాణం చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిపెడ మాజీ సర్పంచ్ పిన్నెంటి సతీష్, చెరుకుమిల్లి మాజీ సర్పంచ్ పట్టపు ప్రసాద్, ఎండపల్లి మాజీ సర్పంచ్ పుప్పాల నరసింహారావు,పట్టపు నాని, పిన్నింటి రత్తయ్య, పిన్నింటి విశ్వేశ్వరరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైత్రీ సేవలు అభినందనీయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మైత్రీ ఫౌండేషన్ 300 కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక నోబెల్ కాలనీలోని ఎవలిన్ గర్ల్స్ హోంనందు జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైత్రీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా మరియు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, ప్రత్యేకించి బాలబాలికల కోసం రూపొందించిన కార్యక్రమాలు ఉన్నత విలువలు తో కూడి ప్రతి ఒక్కరిలో సమాజ సేవ పట్ల ప్రేరేపణ కలిగించే విధంగా ఉన్నాయని అన్నారు. అంతేకాకుండా అతి తక్కువ కాలంలో నే 300 ఈవెంట్స్ పూర్తి చేయడం నిజంగా చాలా గొప్ప విషయం అని మైత్రీ ఫౌండేషన్ సభ్యులు అందరూ సైనికులులా పని చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, అధ్యక్షులు వేణు కుమార్ కార్యదర్శి రాధా కృష్ణ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# మిక్ కళాశాల లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కంచికచర్ల మార్చి 8 మేజర్ న్యూస్ :** స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ మహిళా సాధికారక విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి వి. లక్ష్మీరాజ్యం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జడ్జి వి. లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాలలో మహిళలకు సమానమైన పాత్ర ఉందని, గృహహింస చట్టం, సి ఆర్ టి సి యాక్ట్ మొదలగునవి మహిళలు గౌరవంగా నివసించడానికి చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదని, మహిళలు అన్నీ తానై కుటుంబాన్ని చక్కబెట్టు కుంటారని అన్నారు.నిజ జీవితంలో తన తల్లి, భార్య తనకు ఆదర్శం అని తెలిపారు. మహిళా అభ్యుదయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని, మహిళల హక్కుల కోసం పోరాడిన వారందరినీ ఈరోజు స్మరించుకోవాలని తెలిపారు. మహిళా సాధికారత విభాగం వారు తమ కార్యక్రమాలు మరింత విస్తరించుకోవాలని కోరారు. కళాశాల నిర్వహించిన ఆత్మరక్షణ శిక్షణ తరగతుల విద్యార్థులకు ముఖ్య అతిథి, ప్రిన్సిపల్ ప్రశంసా పత్రములు అందజేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, ఇంజనీరింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు. అలాగే మహిళల న్యాయపరమైన హక్కుల అవగాహన సదస్సు కూడా నిర్వహించారు మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో మహిళల న్యాయపరమైన హక్కుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా న్యాయవాది కె. నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ చట్టం, ర్యాగింగ్ తీవ్రతను బట్టి చట్టంలో ఉన్న పలు శిక్షల గురించి ఆయన వివరించారు. మహిళలకు పని ప్రదేశంలో లైంగిక వేధింపులు గురి అయినచో పోష్ యాక్ట్, ఆస్తి హక్కు, 1937 వ సంవత్సరం నుండి 2005 వ సంవత్సరం వరకు ఉన్న వివిధ చట్టాలు గురించి సోదాహరణంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. వంశీ కిరణ్ మాట్లాడుతూ మహిళల హక్కులు సోదాహరణలతో వరుస క్రమంలో వివరించుట వలన విద్యార్థులు తేలికగా అర్థం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, ఇంజనీరింగ్, డిప్లమా విద్యార్థినులు పాల్గొన్నారు. మహిళా సిబ్బంది, పలువురు విద్యార్థులు నాగేశ్వరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

# మైలవరం ఎమ్మెల్యే జనసేన రెబల్ అభ్యర్థిగా పులిపాక

**మైలవరం నియోజకవర్గ అభివృద్దే ప్రధాన ధ్యేయం**

**స్థానికేతరులను ఓడించండి స్థానికులకు పట్టంకట్టండి**

**మంత్రి చేతిలో కీలుబొమ్మ సర్నాల జనసేన అధిష్టానం మద్దతు నాకే**

**మైలవరంలో గెలిచేది, అందుబాటులోఉండేది నేనే**

**ఎమ్మెల్యే వసంతను నమ్మే పరిస్థితిలో ప్రజలులేరు**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తానని జనసేన పార్టీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులిపాక ప్రకాష్ బాబు పేర్కొన్నారు. జి కొండూరులో ఆయన స్వగృహంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంతోమంది స్థానికేత రులైన అభ్యర్థులే మైలవరం ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి విషయంలో ప్రజలను మోసం చేసి తమ పబ్బం గడుపుకున్నారని, ప్రతిసారి జరిగే ఎన్నికల్లో ప్రజలను ఎన్నో ఏళ్లుగా ఇక్కడ వారు మోసం చేస్తున్నారని 2024లో జరిగే ఎన్నికల్లో మైలవరం ప్రజలు మరోసారి మోసం పోవడానికి సిద్ధంగా లేరన్నారు.మైలవరం నియోజకవర్గ ప్రజలపై స్థానికేతరులైన కొందరు సవతి తల్లి ప్రేమ చూపిస్తూ వన్ మెన్ సోమేన్లుగా వ్యవహరిస్తూ ఇక్కడ వనరులను సదరు ఎమ్మెల్యే లు దోచుకు తింటున్నార న్నారు. నియోజకవర్గంలో ఎక్కువ మంది పేద ప్రజలే ఉన్నారని వారంతా ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నారని పులిపాక ప్రకాష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.మైలవరం నియోజకవర్గంలో ఉన్న వనరుల కోసమే స్థానికేత రులైన అభ్యర్థులు ఇక్క డ పోటీ పడటానికి అత్యుత్సాహం పడుతున్నారన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి స్థానికుడినైనా తనకు పట్టం కట్టాలన్నారు.మంత్రి చేతిలో వైసిపి సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు కీలుబొమ్మని పులిపాక ఘాటుగా విమర్శించారు. ఇటీవల మైలవరంలో జరిగిన పార్టీ కార్యాలయం కార్యక్రమం పేలవంగా మారిందన్నారు. మైలవరం ఎమ్మెల్యేఇటీవల తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నప్పటికీ ఆయనకు ఆ పార్టీ క్యాడ రు దగ్గరకొచ్చే పరిస్థితి లేదన్నారు.ఆయన ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసి అభివృద్ధి విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో తెదేపా, వైకాపా అభ్యర్థులను మైలవరం ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి వారికి గుణపాఠం చెప్పాలన్నారు. జనసేన అధిష్టానం తనకే సంపూర్ణ మద్దతు ఇస్తుందని, క్యా డర్ కూడా తనవైపే ఉంద న్నారు. అలాగే తన తండ్రి మాజీ ఎంపీపీ పులిపాక థామస్, మైలవరం నియోజకవర్గ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని అలాగే మాజీమంత్రి చనమోలు వెంకట్రావు ఆశ యా సాధన కోసం తాను కృషి చేస్తానని పులిపాక ప్రకాష్ బాబు పేర్కొన్నారు. ఇప్పటికే తాను మైలవరం నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్నానని ప్రధానంగా, నిరుద్యోగ యువత, యువకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాన ని మైలవరంలోని వనరులను కాపాడుకుంటూ అవి అందరికీ ఆదాయం ఉండేలా తన వంతు పని చేస్తానని పులిపాక ప్రకాష్ బాబు వెల్లడించారు. ఇప్పటివరకు ఎంతోమంది స్థానికేతరులైన నాయకులను మైలవరం ప్రజలు గెలిపించి మోసపోయారని, స్తానికు డైన నన్ను భారీ మెజార్టీతో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని పులిపాక కోరారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బొండా సుజాత



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్:** అజిత్ సింగ్ నగర్ సెంట్రల్ నియోజక వర్గ కార్యాలయం సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళా కమిటీ ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు, విశిష్ట అతిథిగా బొండా సుజాతపాల్గొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గ మహిళ నాయకులతో కలిసి బోండా ఉమా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కేకును కట్ చేసి,మహిళ నేతలకు తినిపించి,శుభాకాంక్షలుతెలిపారు. అందజేశారు. మహిళా నాయకులు బోండా ఉమాకి, బోండా సుజాత కి సన్మానం చేసి, కేక్ తినిపించారు. ఈ సందర్భంగా బోండా సుజాత మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో ఇంత పెద్ద కుటుంబంతో సంతోషదా యకం అని,అనుక్షణం మహిళల సమస్యలకై పాటుపడే బోండా ఉమాని గెలిపించాలని సూచించారు. తాను ఎన్నికల ప్రచారానికి ప్రతి డివిజన్ కి వెళ్ళినప్పుడు ప్రజలు అందరూ కూడా తనమీద అశేషమైన ప్రామాభిమానాలుచూపిస్తున్నారని,ఈ సందర్భంగా వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తూన్నానని పేర్కొన్నారు. తాను, తమ కుటుంబం ఎప్పటికీ సెంట్రల్ నియోజకవర్గం ప్రజలకు రుణపడి ఉంటామని,మహిళలు స్వయం సమృద్ధి సాధించిన సమాజం అభివృద్ధి చెందుతుం దని,మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని, మహిళల స్వయం సాధికారిత దిశగా సమాజం పునరంకితం కావాలని తెలిపారు.బోండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గ మహిళా నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వ క అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలని, తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తుందని, ఈ రాష్ట్రంలో అనేకమంది మహిళలని నాయకురాలుగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని తెలిపారు. ఈరోజు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మహిళ సాధికారతపై కలలకు రెక్కలు అనే కార్యాచరణ రూపొందించారని తెలియజేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గ మహిళా నాయకులు, బోండా సుజాత తో కలిసి కలలకు రెక్కలు గోడ పత్రికను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోండా ఉమా కలలకు రెక్కలు కార్యక్రమం వివరాలను అందజేశారు.కలలకు రెక్కలుపథకం టాకింగ్ పాయింట్లు మహిళా సాధికారత దిశగా చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ గమరో కీలక ముందడుగు వేశారు. ఈ కార్యక్రమం లో దాసరి ఉదయశ్రీ, పైడి తులసి, సంధి రెడ్డి గాయత్రి, పర్వీన్, లబ్బ దుర్గ, భాగ్యలక్ష్మి, ఈశ్వరి, సత్య, లీల, రాధిక, జనసేన నాయకురాలు ఆలియా తదితరులు పాల్గొన్నారు.



## వంశీ ఎప్పుడు అండగా ఉంటారు

**గన్నవరం, మార్చి 8, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం వైఎస్సా ర్సీపీ కార్యాలయంలో ఐ– ప్యాక్ టీం ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల అధ్యక్షత నియోజకవర్గ సోషల్ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రామిశెట్టి వెంకటేశ్వరరావు, గన్న వరం మండల పార్టీ ప్రెసిడెంట్ బాలు, జెసిఎస్ కన్వీనర్ కైలా శివకుమార్, నాని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ ఎప్పుడు అండగా ఉంటారని అన్నారు. వైఎస్ జగన్ పేద ప్రజల కోసం అనుక్షణం పని చేస్తున్నారని అన్నారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఎన్నో ఏళ్లుగా తన సొంత నిధులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని పేద ప్రజలకు అండగా ఉండే వంశీ మోహన్ ను గెలిపించుకునే భాధ్యత వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా పై ఉందని ప్రత్యర్థులు చేసే అవాస్తవలను రుజువులతో సహా ఎండగట్టే దమ్మున్న సోషల్ మీడియా వైఎస్ఆర్సీపీ సొంతం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మనందరం కష్టపడి 175 టార్గెట్ గా పని చేయాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మెండే సుధాకర్, కో కన్వీనర్ నరేష్, మండల కన్వీనర్లు కో కన్వీనర్లు పల్లీ వీరయ్య, పెనుమాక రాజేష్, విజయ్ రామ్, నవీన్, కోటేశ్వరరావు, తమలం సునీల్, సి,హెచ్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం



**గన్నవరం, మార్చి 8, మేజర్ న్యూస్ :** నేడు మహిళలు అన్ని రంగాల్లో పురోగమిస్తు న్నారని, చట్టసభల్లో సైతం 33 శాతం రిజర్వేషన్ సాధించగలిగారనీ, మహిళల కు మునుపటి కన్నా సమాజం లో విశేష సహకారం లభిస్తోం దని గన్నవరం మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణ మూర్తి అన్నారు. శుక్రవారం అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని, మానవత స్వచ్ఛంధ సేవా సంఘం, గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాన వత స్వచ్ఛంధ సేవా సంఘం పక్షాన గన్నవరం జెడ్పిటిసి సభ్యురాలు అన్నవ రపు ఎలిజబెత్ రాణి, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, బాలుర హైస్కూ ల్ ప్రధానోపాధ్యాయులు నిమ్మగడ్డ రవీంద్ర భవాని లను ఘనంగా సత్కరిం చారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి వీసం ప్రసాదరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యు లు కేఎన్ బాబురావు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు డాక్టర్ వి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే మైనారిటీల సంక్షేమం



**పెడన, మేజర్ న్యూస్ :** మైనారిటీల సంక్షేమానికి టిడిపి అధినేత నారా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని నియోజకవర్గ టిడిపి, జనసేన ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా కృష్ణ ప్రసాద్ అన్నారు. కెమెరాకు పట్టణంలో కల జామ యా మసీదు వద్ద ముస్లిం పెద్దలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మైనా రిటీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది అని,వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసి మైనారిటీలకు తీవ్ర అన్యాయం చేశారు అని అన్నారు. పె ళ్లి కానుక పథకం కింద రూ.10 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం జగన్ ఎందుకు కొనసాగించలేకపోయారని ప్రశ్నించారు. వక్ఫ్ భూములు అక్రమంగా కబ్జాకు గురవుతున్నాయని, టీడీపీ మళ్లీ అధికారంలోకి రాగానే వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీ ఇచ్చారు. ముస్లింల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది టీడీపీయేనని జగన్ ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యాం (హోన్ను), మాజీ వైస్ చైర్మన్ పూలబాబు,ఖదీర్, వహాబ్ ఖాన్, గఫార్, హమిదుల్ల తదితరులు పాల్గొన్నారు.